## కదంతొక్కిన కోకో రైతులు

**ఏలూరు-నవభూమి** కోకో గింజలు కొనుగోలు సమస్య పరిష్కారం కోరుతూ ఏలూరులో రైతులు కదం తొక్కారు. కోకో గింజలు, కోకో కాయలతో నిరసన తెలిపా రు. అంతర్జాతీయ మార్కెట్ ప్రకారం కోకో గింజ లకు కిలో రూ.900 ధర ఇచ్చి విదేశీ గింజల దిగుమతులు ఆపాలంటూ నినాదాలు చేశారు. తొలుత కలెక్టరేట్ నుంచి ఫైర్‌స్టేషన్ మీదుగా ఉద్యానశాఖ డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయం వద్దకు చేరుకుని నిరసన తెలిపి కలెక్టరేట్ వద్ద ధర్నా కొనసాగించారు. కలెక్టర్‌కు వినతిపత్రం అందచేశారు. ఏపీ రైతు సంఘం కార్యదర్శి కె.శ్రీ నివాస్ మాట్లాడుతూ కోకో గింజలు కొనుగోలు కంపెనీలు సిండికేట్‌గా మారి రైతులను ఇబ్బం దులకు గురిచేస్తున్నా ప్రభుత్వం, అధికారులు పట్టించుకోకపోవడం అన్యాయం అన్నారు. అంత ర్జాతీయ మార్కెట్ ప్రకారం కిలోకు రూ.900 ధర కల్పించి కొనుగోలుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. విదేశీ దిగుమతులు తక్షణమే నిలుపుదల చేసి రైతుల వద్దనున్న గింజలు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కోకో రైతుల సంఘం నాయకులు డి.రామకృష్ణ, ఎస్. గోపాలకృష్ణ, జె.కాశీబాబు, గోపాల్‌రావు, అచ్యుత రామయ్య, కట్టా సుబ్బారావు, సుబ్బారెడ్డి తదిత రులు మాట్లాడుతూ గత ఏడాది ఖోఖో గింజల కు రూ.వెయ్యి ధర వచ్చిందన్నారు. ప్రస్తుత మా ర్కెట్లో రూ.900లకు ధర ఉన్నా ఖోఖో గింజలు కొనుగోలు కంపెనీలు ధర చెల్లించడం లేదన్నారు. తక్షణం సమస్యపై ప్రభుత్వం జోక్యం చేసుకుని న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోకో, కొబ్బరి రైతుల సంఘం నాయకులు జి.రమేష్‌రెడ్డి, కె.సతీష్, సుబ్బారావు, పెద్ద సంఖ్యలో కోకో రైతులు తరలివచ్చారు.రైతు సమస్యలపై స్పందించిన కలెక్టర్ కోకో రైతు సమస్యలపై కలెక్టర్ కె.వెట్రిసెల్వి సానుకూలంగా స్పందించారు. రైతు సంఘం నాయకులు, కార్యకర్తలు కలెక్టర్‌ను గురువారం కలిసి సమస్యలను విన్నవించారు. ఎరువుల ధరలు, కూలి ఖర్చులు పెరిగాయని, కోకో గింజ లు కోనుగోలు సమస్యపై ప్రభుత్వం, అధికా రులు వెంటనే జోక్యం చేసుకోవాలని కోరారు.

## డా.. సయ్యద్ షహనాజ్‌కు మహిళా ధాత్రి పురస్కారం





**ఒంగోలు, మార్చి 8 (నవభూమి)** సూర్య శ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ నిర్వహకులు డా.. సయ్యద్ షహనాజ్ కు కడప జిల్లాకు చెందిన వివేకానంద సేవాశ్రమం వారు "మహిళా దాత్రి" పురస్కారాన్ని ప్రకటించారు. వివేకానంద సేవాశ్రమం వ్యవస్థాపకులు రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, మహిళల అభ్యున్నతి కోసం సామాజిక సేవా రంగంలో విశేష సేవలను అందిస్తున్న షహనాజ్ కు ఈ పురస్కారాన్ని అందించడం సంతోషంగా ఉందని తెలిపారు. షహనాజ్ తన కుటుంబ బాధ్యతతో పాటు సామాజిక బాధ్యతను నిర్వహిస్తూ, నేటి సమాజానికి ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. వివేకానంద ఫౌండేషన్ సంస్థ ద్వారా "మహిళా దాత్రి" బిరుదును మీకు అందించడం ఎంతో గౌరవంగా ఉందని తెలియజేశారు. కార్యక్రమంలో పర్చూరి వరప్రసాద్, సయ్యద్ షబానాబాను, ఫౌండేషన్ కమిటీ సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు





**దెందులూరు-నవభూమి:** అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా తేజ అభి చారిటబుల్ ట్రస్ట్ ఏలూరు వారి ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్ పర్సన్ టి స్వరూప రాణి దెందులూరు లోని బాలసదనం మరియు శనివారపు పేటలోని బాలల వసతి గృహంలోని పిల్లలకు బిస్కెట్స్ పండ్లు పంపిణీ చేసి ఉన్నారు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్ పర్సన్ టోకూరి స్వరూప రాణి తో పాటు కేథరిన్ చర్చ్ విచారణ కర్తలు ఫాదర్ మైఖేల్ గారు మరియు దోమతోటి విజయలక్ష్మి చట్టుమాల కవిత దొడ్డికర్ల సృజన మరియు అనురాధ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆ బాల బాలికలను ఉద్దేశించి స్వరూప రాణి వారికి మంచి భవిష్యత్తు రావాలని ఉన్నతమైనటువంటి భవిష్యత్తుని వారు పొందాలని అభిలాషించారు ఫాదర్ మైకల్ మాట్లాడుతూ చెడు అలవాట్లు చెడు లక్షణాలు విడనాడి క్రమశిక్షణ కలిగిన జీవితాన్ని అలవర్చుకోవాలని వారికి తెలియజేసినారు విజయలక్ష్మి చక్కటి అర్థవంతమైన అమ్మ మీద పాటలను పాడి వారిని ప్రోత్సహించారు.

## పైడి చింతపాడులో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

### కొల్లేరు లంక గ్రామాల ఆడపడుచు ప్రజా సంక్షేమ సమితి చైర్ పర్సన్ ముంగర ఉమాదేవికి ఘన సన్మానం



**దెందులూరు మార్చి 8నవభూమి :** :కొల్లేరు గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి మహిళల అభివృద్ధి సంక్షేమానికి నిరంతరం పనిచేస్తున్న లేడీ లెజెండ్ గా పేరుపొందిన కొల్లేరు ఆడ పడుచు కొల్లేరు అభివృద్ధి సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తున్న కొల్లేరు ప్రజా సంక్షేమ సమితి చైర్పర్సన్ ముంగర ఉమాదేవిని పలువురు మహిళలు ఘనంగా సత్కరించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా టిడిపి మహిళా నియోజకవర్గ నాయకురాలు పైడి చింతపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు ముంగర ఉమాదేవిని పలువురు మహిళలు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఉమాదేవి మాట్లాడుతూ మహిళల అభివృద్ధి సంక్షేమానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఇంటికి మహిళలలే అత్యంత కీలకమని మహిళ అభివృద్ధి చెందితే కుటుంబం అభివృద్ధి చెందుతుందని కుటుంబంలో ప్రతి ఒక్కరు అభివృద్ధి చెందుతారని మహిళలను గౌరవించవలసిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని ఉమాదేవి అన్నారు.

## మహిళలపై దాడులు అరికట్టేందుకు చర్యలు

**పెనుమంట్ర-నవభూమి :** మహిళలపై దాడు లు అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, మహిళా రక్షణ బృందాల ఏర్పాటు చేశామని ఏలూరు రేంజ్ ఐజి జీవీజీ. అశోక్‌కుమార్ తెలిపారు. పెనుమంట్ర పోలీస్‌స్టేషన్‌ను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలిం చారు. విలేకరులతో మాట్లాడుతూ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈవ్ టీజింగ్ అరికట్టేందుకు కళాశాల, హైస్కూల్ స్థాయిలో ఈగల్ క్లబ్బులను ఏర్పాటు చేశామ న్నారు. గంజాయి, డ్రగ్స్‌పై నిఘా వ్యవస్థలు డేగ కన్ను వేశాయన్నారు. మార్టేరులో అవుట్ పోస్టు పునరుద్ధరి స్తామన్నారు. ఎస్పీ నయీమ్‌ఆస్మి, డీఎస్పీ శ్రీవేద, పెనుగొండ సీఐ రాయుడు విజయ్‌కుమార్, పెనుమంట్ర ఎస్ఐ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

### 26న జరిగే పోలవరం నిర్వాసితుల

# మహా ధర్నాను జయప్రదం చేయండి

◆ **సిపిఎం పార్టీ చింతూరు మండల కమిటీ**



**చింతూరు నవభూమి న్యూస్ మార్చి 8 :** పోలవరం నిర్వాసితుల సమస్యలు తక్షణమే పరిష్కరించి, పునరావాసం,ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ చెల్లించాలని స్థానిక సమస్యలు పరిష్కారం చేయాలని, తునికాకు ప్రూనింగ్ పనులు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ మార్చి 26న చింతూరు ఐటీడీఏ ముందు జరిగే ధర్నా ను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ చింతూరు మండల కమిటీ పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా చింతూరు లో జరిగిన సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పల్లపు వెంకట్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కారం చేస్తామని చెప్పడం తప్ప ఆచరణలో అమలు కావడం లేదని అన్నారు. లీడర్ సర్వే ద్వారా మొదటి ప్రాధాన్యత క్రమంలో ఎంపిక చేసిన గ్రామాలకు స్ట్రక్చర్ వ్యాల్యూ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ చెల్లిస్తామని గ్రామసభల ద్వారా 2024 నవంబర్ నుండి నిర్వాసితులకు తెలియజేసిన ప్రభుత్వం ఇంతవరకు ఒక్క గ్రామానికి కూడా పరిహారం చెల్లించలేదని తెలియజేశారు. గ్రామసభల ద్వారా తీసుకున్న వివరాలు సక్రమంగా జాబితాలు ప్రకటించే దాంట్లో లేకపోవడం, జాబితాలో లోపాలు ఉండటం, చింతూరు లాంటి గ్రామంలో చాలామందికి జాబితాలో పేర్లు నమోదు కాకపోవడం నిర్వాసితులను ఆందోళనకు గురి చేస్తుందని అన్నారు. మరల మూడు నెలలు గడిస్తే వర్షాకాలం వరదలు వచ్చి నిర్వాసితులందరూ అనేక ఇబ్బందులు గురికావాల్సి వస్తుందని అన్నారు. గత ప్రభుత్వం మీద నిందలు వేస్తూ కాలం గడపడం కంటే, కూటమి ప్రభుత్వానికి ప్రజలు ఏ నమ్మకంతో భారీ మెజార్టీ ఇచ్చారో ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని తెలియజేశారు. ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్ 6 లు ఇప్పటివరకు పూర్తిస్థాయిలో అమలు చేసే దాంట్లో నిర్లక్ష్యంగా ఉందని, గ్రామాల్లో మంచినీరు,రోడ్లు,విద్యుత్ తత్తర మౌలిక సమస్యలు పేరుకుపోతున్నాయని తెలియజేశారు. అనేకమంది ఫంక్షన్ పెట్టుకోవడానికి అర్హులు ఉన్న గత రెండు సంవత్సరాలుగా పెన్షన్ పెట్టుకొని అవకాశం లేకపోవడంతో అర్హులు నష్టపోతున్నారని అన్నారు. ఫిబ్రవరి పూర్తయిన ఏజెన్సీలో రెండో పంటగా భావించే తనికాకు ప్రూనింగ్ పనులు ప్రభుత్వం ఇంతవరకు చేయించకపోవడం దుర్మార్గమని అన్నారు. ఈ సమస్యల పరిష్కారం కొరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మార్చి 26న జరిగే మహా ధర్నాను పోలవరం నిర్వాసితులు, ఇతర ప్రజలందరూ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు సీసం సురేష్, నాయకులు యర్రంశెట్టి శ్రీనివాస్,మల్లం. సుబ్బమ్మ,మొట్టమ్ రాజయ్య, పోడియం లక్ష్మణ్, మడకం. చిన్నయ్య, సవలం. కన్నయ్య, చింతా రాంబాబు, కారం. సుబ్బారావు, పత్రా రమేష్ ఇతరులు పాల్గొన్నారు.

# మహిళలను అన్ని రంగాల్లో రాణించాలి



**ఎమ్మిగనూరు,మార్చి 08 (నవభూమి న్యూస్ ):**మహిళలను గౌరవించడం మన భారతీయ సంస్కృతిఅని,మహిళలను అన్ని రంగాల్లో రాణించాలని సర్పంచ్ విరుపాక్షి రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళల దినోత్సవం సందర్భంగా శుక్రవారం నందవరం మండల పరిధిలో ముగతి గ్రామ పంచాయతీ సెక్రెటరీ రవి ఆధ్వర్యంలో గ్రామసభ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి యుఓపిఆర్డి సందీప్, సర్పంచ్ విరుపాక్షి రెడ్డి మాట్లాడుతూ, విద్యా ఉద్యోగ ఉపాధి అవకాశాల్లో మహిళలు పురుషులతో సమానంగా రాణించాలని కోరారు. దీనిలో భాగంగా మహిళలు విలువలు, క్రమశిక్షణ, ధైర్యాన్ని అలవర్చుకోవాలని తెలిపారు. నేటి సమాజంలో మహిళలు రాజకీయ,ఆర్థిక,సామాజిక రంగాల్లో ప్రగతిపథంలో పయనిస్తున్నప్పటికీ మన దేశంలో మహిళలపై లింగ వివక్షత, లైంగిక దాడులు, గృహహింస, లాంటి దురాచారాలు అక్కడక్కడ జరుగుతున్నాయని వాటిని రూపుమాపడానికి మహిళలందరూ ఐకమత్యంతో నడుంబిగించి పోరాటం చేసేటట్లు దృష్టి సారించాలని కోరారు.కావున ప్రతిమహిళా మహిళాచట్టాల పట్ల అవగాహన కలిగి ఉండడంవల్ల తనను తాను సులభంగా రక్షించుకోవచ్చని పొదుపు మహిళలకు సూచించారు.ముగతి గ్రామ పంచాయతీ సెక్రెటరీ రవి మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ, ఆడపిల్లలను పెంచే విధానంలో తల్లిదండ్రులు లింగ వివక్షత చూపకుండా స్వేచ్ఛ సమానత్వం కల్పించడమే కాకుండా భారతీయ సాంప్రదాయాలకు అతీతంగా పెంచాలి.మహిళా సాధికారత విద్య ద్వారానే సాధ్యము. కాబట్టి రాజ్యాంగం కల్పించిన విద్యా హక్కుద్వారా ప్రతి మహిళను చదివించి 'ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు' అనే నినాదంతో వారి బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో పొదుపు లక్ష్మి మహిళలు,మాజీ మండల సమైక్య అధ్యక్షురాలు సువర్ణ, గ్రామ సచివాలయం అధికారులు కేపీ నాగరాజు, మహిళా పోలీస్, గిరిజ, వివో ఏలు దస్తగిరి,వెంకట్రామిరెడ్డి, మంగమ్మ,మార్తమ్మ, సిపిఐ నాయకుడు సోమేశ్ రెడ్డి,పాల్గొన్నారు.

# 10న గోవాడ షుగర్ ఫ్యాక్టరీ సందర్శన

◆ **సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనువాసు**



**మాడుగుల మార్చి 8 నవభూమి :**మార్చి 10 వ తేదిన ఉదయం పది గంటలకు గోవాడ షుగర్ ఫ్యాక్టరిని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనువాసురావు పరిశీలించి స్తానిక రైతులతో ముఖాముఖి కార్యక్రమం చేపడు తున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి వెంకన్న పేర్కొన్నారు.శనివారం ఆయన మాట్లాడుతూ చోడవరం చక్కెర కర్మాగారానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారం లేకపోవడం తో ఆర్థిక సమస్యలతో కొట్టు మిట్టాడుతోందని తెలిపారు.కూటమి నాయకులు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయక పోవడంతో ప్యాక్టరి పరిస్థితి దుర్భరంగా తయారు అయిందని తెలిపారు.ఫ్యాక్టరీని 2002-2003 సీజన్లో క్రషింగ్ కెపాసిటీ రోజుకు 2500 టన్నులు నుండి 4 వేల టన్నులకు పెంచారని , అప్పుడు ప్లాంటును అప్డేట్ చేసి 12.5 మెగావాట్ల కెపాసిటీతో కో జనరేషన్ ప్లాంటును ఏర్పాటు చేసి 6.25 మెగావాట్లు ఫ్యాక్టరీ అవసరాలకు వినియోగించుకుని మిగిలిన 6.25 మెగావాట్ల విద్యుత్ ను ఏపీఈపీడీసీఎల్ కు సప్లయ్ చేయాలని తద్వారా ఏడాదికి రమారమి రూ.5 కోట్లు వస్తుందని అంచనా వేశారని అన్నారు. 2 టర్బైన్లు ఏర్పాటు చేసి తర్వాత సరైన మరమ్మ తులు చేయించకపోవడం తో ప్రతి ఏడాది సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు.ఈ ఏడాది టర్బైన్ బ్రేకర్ సమస్యలు ఎక్కువగా వస్తున్నాయని తెలిపారు.చోడవరం షుగర్ ఫ్యాక్టరీ దీనస్థితి రైతులకు కార్మికులకు తప్పని తిప్పలు ఫ్యాక్టరీ లో సొమ్ము లేక, అధికార పార్టీ నాయకులు సహకరించక సతమతమోతోందని తెలిపారు.కూటమి ప్రభుత్వం అదికారంలోకి వచ్చిన తరువాత పూర్తిగా నిర్లక్ష్యం చేయడంతో చోడవరం షుగర్స్ ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుందని తెలిపారు.గత ఏడాది చెరుకు సప్లై చేసిన రైతులకు టన్నుకు ఇంకా రూ.150 చెల్లించవలసి ఉండగా, కార్మికుల కు 4 నెలలు నుండి జీతాలు చెల్లించ లేదన్నారు.ఈ ఏడాది పాత మెషీన్లతో సాంకేతి క సమస్యలు ఎక్కువ అయ్యాయని తెలిపారు. దీంతో పాటు రిటైర్డ్ కార్మికులకు కనీసం గ్రాట్యుటీ కూడా చెల్లించ లేదని అవేదన వ్యక్తం చేశారు.ఫ్యాక్టరీ నిర్వహణకు కూడా డబ్బులు లేవంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చునని అన్నారు.ఫ్యాక్టరీకి సన్నకారు, చిన్నకారు రైతులు ఎక్కువగా ఉండడంతో ఫ్యాక్టరీపై ఉన్న అభిమానంతో చెరుకు రైతులు చెరుకు సప్లై చేస్తున్నారని తెలిపారు.రైతులు చెరుకు తీసుకొస్తున్నా సకాలంలో క్రషింగ్ చేయలేని పరిస్థితిలో ఫ్యాక్టరీ ఉందన్నారు. ఇప్పటివరకు 65 వేల 553 టన్నులు చెరుకు గానుగ ఆడగా, కనీసం లక్ష 50 వేల టన్నులు అయినా క్రెషింగ్ చేయవలసిన అవసరం ఉందన్నారు. రైతులను కార్మికులను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయిస్తే 25 వేల కుటుంబాలను ఆదుకున్నట్లు అవుతుందని తెలిపారు. గోవాడ షుగర్ ఫ్యాక్టరీ మనుగడ పాడయితే చోడవరం, మాడుగుల నియోజక వర్గాల్లో ప్రజల జీవన సరళికి ప్రమాదం ఏర్పడుతుందని తెలిపారు. దీనిపై సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనువాసు రావు , కె లోకనాదం తదితరులు 10 వ తేదీన ప్యాక్టరిని పరిశీలించి రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొని ప్యాక్టరి రక్షణ కోరకు భవిష్యత్తు కార్యాచరణ రూపోందిస్తారని తెలిపార.దీనికి గోవాడ షుగర్ ప్యాక్టరి పరిదిలో ఉన్న చేరుకు రైతులందరు ఉదయం 10 గంటలకు ఈ కార్యక్రమం లో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వెంకన్న కోరారు.

## కొవ్వలిలో విభిన్నంగా మానవీయ కోణంలో మహిళా దినోత్సవం

◆ **సమాజ శ్రేయస్సు సంస్థ ద్వారా పేద మహిళలకు ఘన సన్మానం**

**దెందులూరు మార్చి 8నవభూమి :** :అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా దెందులూరు మండలం కొవ్వలిలోని రాజులపేటలోని ప్రజా శ్రేయస్సు సంస్థ ఆధ్వర్యంలో కొవ్వలి గ్రామపంచాయతీ పరిధిలో 12 మంది 100% వికలాంగుల దివ్యాంగులుగా ఉండి ఇంటికి మంచం మీదకే పరిమితమైన చిన్నారులను దివ్యాంగులను 30 సంవత్సరాల పాటు కంటికి రెప్పలా కాపాడుతున్న తల్లిని ప్రజా శ్రేయస్సు సంస్థ ద్వారా పసుపు కుంకుమ చీర గాజులు స్వీట్ బాక్స్ అందించి అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా దివ్యాంగులను కంటికి రెప్పలా కాపాడుతున్న తల్లిని ఆసుపత్రి కొవ్వలి రాజులు పేటకు చెందిన ప్రజా శ్రేయస్సు సంస్థ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కస్కుర్తి మమత.అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కొవ్వలి గ్రామంలోని సమాజ శ్రేయస్సు ఇది మా బాధ్యత అనే సంస్థ వారు,20 దివ్యాంగులు, మంచం పట్టి ఉన్నరు. వారి తల్లులకు పసుపు కుంకుమ గాజులు చీరలు పెట్టి సత్కరించినారు, నవ మాసాలు మోసి కన్నటువంటి పిల్లలు, పుట్టుకతో దివ్యాంగులుగా ఉండటం వలన బాధ్యతతో వారిని పెంచడం ఎంతో అభినందనీయమని సమాజ శ్రేయస్సు ఇది మా బాధ్యత సంస్థ వారు వ్యక్తం చేసినారు. దివ్యాంగత్వంతో మంచంపై పడి ఉన్న వారిని సందర్శించి వారి తల్లులను సత్కరించడం జరిగినది, కార్యక్రమంలో సంస్థ సభ్యులు కసుకుర్తి మమత, జాస్తి ఉమాదేవి, మచిన శ్రావణి, వేదుళ్ళ శివ పద్మవాణి,గారపాటి శ్రీతార, గురువెల్లి మాధురి, బోదరాజ్ కుమార్,బురేలా వెంకటేశ్వరరావు,నీట్టా రజనికుమారి.. తదితరులు పాల్గొన్నారు.



## కొల్లేటి పెద్దింట్లమ్మకు ఎనిమిదవరోజు ప్రత్యేక పూలతో అలంకరణ

### పెద్దింట్లమ్మ దేవస్థానంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు



**దెందులూరు-నవభూమి మార్చి8 :** పెద్దింట్లమ్మగా కొంగు బంగారంగా, కోరికలు తీర్చే కల్పవల్లిగా కొల్లేటికోటలో వేంచేసి ఉన్న శ్రీ పెద్దింటి అమ్మవారి జాతర మహోత్సవాలు భక్తుల సందడితో అమ్మవారి ఆలయంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. శనివారం ఎనిమిదవ రోజు అమ్మవారిని వేలాది మంది భక్తులు దర్శించుకున్నారు. పెద్దింట్లమ్మ తల్లి ఆలయ కార్య నిర్వహణ అధికారి (ఈవో)కూచిపూడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉదయం 5 గంటల నుండి శ్రీ అమ్మవారికి నూతన వస్త్రాలంకరణ మరియు పలు రకాల పూలతో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. మావరణ పూజ, షష్ఠావరణ కళా శార్చన, పుష్పాలంకరణ ధూప సేవ,బాల భోగం, నీరాజనం, మంత్రపుష్పము అనంతరం ఉచిత ప్రసాదం వితరణ మంత్ర పుష్పములు వంటి పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు అమ్మవారికి నిర్వహించారు. ఆలయ కమిటీ వారు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలను పెద్దింట్లలమ్మ ఆలయ కమిటీ సభ్యులతో పాటు ఆలయ ఈవో కూచిపూడి శ్రీనివాస్ అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. భక్తులకు త్రాగునీరు ఇబంది లేకుండా అమ్మవారి దర్శనం అయ్యే విధంగా అన్ని జాగ్రత్తలు ఏర్పాటు చేసింది పెద్దింట్లమ్మ ఆలయ కమిటీ ఈవో కూచిపూడి శ్రీనివాసరావు దగ్గరుండి ఉత్సవ పనులను పర్యవేక్షిస్తున్నారు.

## ప్రధానమంత్రి బాల పురస్కార్ అవార్డు అందుకున్న జెస్సీరాజ్‌ను సన్మానించిన ముఖ్యమంత్రి సతీమణి నారా భువనేశ్వరి

### జెసి రాజ్‌ను సన్మానించిన ముఖ్యమంత్రి సతీమణి నారా భువనేశ్వరి




**దెందులూరు మార్చి 8 :**అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా దెందులూరు మండల ముద్దుబిడ్డ జోగన్నపాలెం గ్రామానికి చెందిన మాత్రపు సురేష్ రాధా దంపతుల కుమార్తె స్కేటర్ క్రీడా విభాగంలో దేశ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకుని ప్రధానమంత్రి బాల పురస్కార్ అవార్డు అందుకున్న జెసిరాజ్ మాత్రపును అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విజయవాడ అమరావతిలో పలువురు ప్రముఖుల ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి. హెరిటేజ్ సంస్థల అధినేత నారా భువనేశ్వరి చేతుల మీదుగా జెసిరాజ్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు జెసిరాజ్ ఉన్నత స్థానంలోకి వెళ్లేందుకు అన్నివేళలా సహాయ సహకారాలు అందించిన మాత్రపు సురేష్ రాధా దంపతులను అభినందించారు.

## పివికెఐటిలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**అనంతపురం మార్చి 08 నవభూమి :**స్థానిక రుద్రంపేట రోడ్డులోని పివికేకే ఇంజనీరింగ్ కళాశాల (అటానమస్) నందు మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బండి రమేష్ బాబు అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జేఎన్టీయూ అనంతపురం మహిళా సాధికారత విభాగ డైరెక్టర్, ఆంగ్ల ఆచార్యురాలు ప్రొఫెసర్ వి.బి. చిత్ర గారు మాట్లాడుతూ "మహిళలు నేటి సమాజంలో ఆత్మగౌరవం, ఆత్మస్థైర్యంతో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ, సమాజానికి మహిళా శక్తిని తెలియజేయాలి. భావితరాల మహిళా యువతకు ఆదర్శంగా నిలవాలి" అని ఆకాంక్షించారు.కళాశాల చైర్మన్ డాక్టర్ పల్లె కిషోర్ మాట్లాడుతూ, "మహిళలు అన్ని రంగాల్లోను సమర్థతను ప్రదర్శిస్తూ పురోగమించాలి. వారి అభ్యున్నతికి కళాశాల ఎల్లప్పుడూ తోడుగా ఉంటుంది" అని పేర్కొన్నారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బండి రమేష్ బాబు మాట్లాడుతూ, "మహిళా యువత సరికొత్త లక్ష్యాలను చేరుకోవడానికి నడుసుకోవాల్సిన మార్గాన్ని ఎంచుకుని, నిరంతరం కృషి చేయాలి. అన్ని రంగాల్లో మహిళా అభివృద్ధి ప్రతిబింబించేలా మన ప్రయత్నాలు సాగాలి" అని సూచించారు.ఈ సందర్భంగా మహిళా అధ్యాపకులు ప్రదర్శించిన "అన్ని రంగాలలోనూ మహిళల పాత్ర" నాటిక విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం మహిళా అధ్యాపకులకు నిర్వహించిన వివిధ ఆటల పోటీలలో గెలుపొందిన వారికి ముఖ్య అతిథులచే బహుమతులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి. దీప్తి జోర్దానా, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ కె. మనోహర్ రెడ్డి, ప్రోగ్రాం కన్వీనర్ డాక్టర్ ఎ. పావని, కో-కన్వీనర్ వై. మమత గారితో పాటు మహిళా బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



## చేపలు పట్టడానికి వెళ్లి.. అన్నదమ్ములు దుర్మరణం



**చాట్రాయి-నవభూమి:** మండలంలోని తుమ్మగూడెంలో గురువారం చేపలు పట్టడానికి వెళ్లిన ఇద్దరు అన్నదమ్ములు మొలుగుమాటి చంద్రశేఖర్(30), విజయకుమార్(27) నీటిలో మునిగి మృతి చెందారు. వ్యవసాయ పనులకు వెళ్లివచ్చిన అన్నదములు మధ్యాహ్నం నుంచి జయపురం చెరువులో చేపలు పట్టడానికి వెళ్లారు. చేపలు పడుతుండగా విజయకుమార్ నీటిలో మునిగి పోతుండడంతో తమ్ముడిని రక్షిం చడానికి చంద్రశేఖర్ నీటిలో దూకాడు. ఇద్దరు మునిగిపోతుండటంతో అక్కడే చేపలు పడుతున్న కొంతమంది రక్షించే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. సమాచారం అందుకున్న ఎస్ఐ రామకృష్ణ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి వెళ్లి మృతిదేహాలను వెలికితీయించి పోస్టుమార్టం నిమిత్తం తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు. అన్నదమ్ములు మృతి చెందటంతో తుమ్మగూడెం శివారు బిల్డింగ్‌గూడెంలో విషాదం నెలకుంది. అన్నదమ్ముల మృతదేహాలపై తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల రోదిస్తున్న తీరు చూపరులను కంటతడి పెట్టించింది. మృతులు చంద్రశేఖర్‌కు భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె, విజయకుమార్‌కు భార్య కుమారుడు కుమార్తె ఉన్నారు. సర్పంచ్ మారె మ్మ, స్థానిక నాయకులు మందలపు రాజారావు, మాదల నరసింహారావు మృతుల కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. విద్యుదాఘాతంతో షిఫ్ట్ ఆపరేటర్ మృతి పామాయిల్ తోటలోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌పై పనులు నిర్వహిస్తున్న షిఫ్ట్ ఆపరేటర్ విద్యు దాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందా డు. తడికలపూడి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కళ్ళచెరువు పంచాయతీ పాతగండి గూడెం గ్రామానికి చెందిన గండిబోయిన రాజు (29) విద్యుత్ సబ్ స్టేషన్‌లో షిఫ్ట్ ఆపరేటర్‌గా పని చేస్తున్నాడు.

## ఎన్‌ఎఫ్ఐడబ్ల్యు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం



**సత్తుపల్లి, నవభూమి, మార్చి 8 :** ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు నిమ్మటూరి రామకృష్ణ మాట్లాడుతూ నాగరిక సమాజంలోనూ మహిళలకు పురుషులతో సమానమైన గుర్తింపు దక్కటం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం పనులలోను మహిళలకు ఒక రేటు పురుషులకు మరొక రేటు ఇవ్వటం ద్వారా ప్రభుత్వమే వివక్ష చూపుతోందన్నారు. సమాన పనికి సమాన వేతనం ప్రైవేట్ రంగంలోనూ ఉండాలన్నారు. మహిళల ప్రాధాన్యతను తగ్గించడం వలన పురుష సమాజమే వెనకబడి పోతుందన్నారు. పిల్లలకు తల్లి మొదటి గురువు అని చదువుల్లో వారికి అగ్ర తాంబూలం ఉండాలన్నారు. విద్యావంతురాలైన మహిళ తన సంతతిని ఉన్నతంగా తీర్చిదిద్దుతుందన్నారు. సత్తుపల్లి మండల సిపిఐ మండల కార్యదర్శి తడికమళ్ళ యోబు మాట్లాడుతూ మహిళలకు నేటి సమాజంలో రక్షణ కరువైందన్నారు. మహిళల భద్రత మనందరి బాధ్యత అన్నారు. ఏఐటియుసి సత్తుపల్లి మండల కార్యదర్శి తెల్లగారపు రామారావు మాట్లాడుతూ కార్మిక చట్టాల్లో మహిళలపై ఉన్న చిన్న చూపులో మార్పులు రావాలన్నారు. మహిళల కష్టాన్ని సమాజం గుర్తించాలన్నారు. ఏ ఐ టి యు సి జిల్లా కమిటీ సభ్యులు మహిళా సమైక్య మండల అధ్యక్ష కార్యదర్శులు మహదేవ లక్ష్మి మాట్లాడుతూ పురుషులతో సమానమైన గుర్తింపు లభించినప్పుడే మానవ సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. కుంట వెంకమ్మ, పొదిలి సావిత్రి, జరీనా, శ్రీలక్ష్మి, జక్కంపూడి వెంకటలక్ష్మి, జి రాజ్యలక్ష్మి, రాఘవమ్మ, సత్యవతి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ లీడర్ సాయికి ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలి: ఎన్డీఏ కూటమి నాయకులు డిమాండ్





**కాట్రేనికోన (నవభూమి):** కాట్రేనికోన మండలం చిలకాయి చెరువులో కాట్రేనికోన మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వెంట్రు సుధీర్ క్యాంపు కార్యాలయంలో అత్యవసర సమావేశం నిర్వహించి ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు నరసాపురం నియోజకవర్గం పరిశీలకులు గుత్తుల సాయి గారికి ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ ఇవ్వాలని నాయకులు, కార్యకర్తలు డిమాండ్ చేయడం జరిగింది, అనంతరం అమలాపురంలో జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు కింజరాపు అచ్చెన్నాయుడు ముమ్మిడివరం నియోజకవర్గంలో ఉన్నా ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలతో ముమ్మిడివరం నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ దాట్ల బుచ్చిబాబు తో కలిసి వినతి పత్రం ఇచ్చి గుత్తుల సాయి గారికి ఎమ్మెల్సీపదవితో సముచిత స్థానం కలిపించాలని కోరడం జరిగింది..ఈ కార్యక్రమంలో జిల్లా బి.సి సెల్ అధికార ప్రతినిధి విత్తనాల వెంకటరమణ, సీనియర్ నాయకులు కంచర్ల కృష్ణ, కాట్రేనికోన బూత్ ఇంచార్జ్ కడలి వెంకట సత్యనారాయణ, గెద్దనపల్లి యూనిట్ ఇంచార్జ్ గోడి వెంకట్రావు, దొంతికుర్రు గ్రామకమిటీ అధ్యక్షులు యనమదల వెంకట రమణ, మహిళా విభాగం సాపే రూప, దొంతికుర్రు బూత్ ఇంచార్జ్ కడలి నాగరాజు, సంసాని గంగాధర్,సానబోయిన శ్రీహరి, కొవ్వూరి శ్రీనివాసరాజు, గుత్తుల సూరిబాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మహిళలు అందరూ కలిసి గౌరవించుకోవాలి: సర్పంచ్ ఈశ్వరి





**ఉప్పలగుప్తం (నవభూమి):** అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఉప్పలగుప్తం మండలం కూనవరం గ్రామ సచివాలయంలో గ్రామ సర్పంచ్ వాకపల్లి ఈశ్వరి సత్యనారాయణ అధ్యక్షతన మహిళా వేడుక కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో పంచాయితీ వార్డు మెంబర్స్ సుందర్శిడి కనకదుర్గ పెయ్యాల మంగ మరియు డ్వాక్రా మహిళలు జనసేన వీర మహిళలు సుందర్శిడి వరలక్ష్మి ఉపాధి హామీ పథకం మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల ఆకలి తీర్చుతున్న అన్నదాన సత్రాలు

◆ జ్యోతి క్షేత్రం మన అందరిది జ్యోతి క్షేత్రాన్ని కాపాడుకుందాం

**కాశినాయన మార్చి 0 8 (నవభూమి ) :**గత సంవత్సరం డిసెంబర్ 07 వ తేదిన బద్వేల్ టిడిపి ఇంచార్జీ రితీష్ రెడ్డి , బద్వేల్ టిడిపి మాజీ ఎమ్మెల్యే విజయమ్మ , - డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ ను జ్యోతి క్షేత్రం కు అడ్డంకులు గురించి వివరించిన నేతలు జ్యోతి క్షేత్రంలో ఉన్న శ్రీ అవధూత కాశి రెడ్డినాయన నిత్య అన్నదాన కార్యక్రమం గురించి కేంద్ర అటవీ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్ ను గత సంవత్సరం డిసెంబర్ 18 వ తేదిన కలిసిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ , బద్వేల్ టిడిపి ఇంచార్జీ రితీష్ రెడ్డి.అన్నం పరబ్రహ్మ స్వరూపం ఏది లోపించినా బ్రతకగలం కానీ ఆహారం లోపిస్తే బ్రతకలెం దానా లాన్నింటిలోకి అన్న దానం మిన్న అని అన్నదానాన్ని మించిన దానం మరొకటి లేదని చెప్తారు మన పెద్దలు . . . ఎందుకు అంటే ఏది దానంగా ఇచ్చిన ఎంత ఇచ్చినా కూడా ఇంకా కావాలనిపిస్తుంది. కానీ అన్నదానంలో మాత్రం దానం తీసుకున్న వారు ఇంకచాలు అని చెప్పి సంతృప్తి గా లేస్తారు. ఏ దానం ఇచ్చినా దానం తీసుకున్న వారిని మనం సంతృప్తి పరచకపోవచ్చు కానీ అన్న దానం చేస్తే మాత్రం దానం తీసుకున్న వారిని పుర్తిగా సంతృప్తి పరచవచ్చు. అన్న దాన్నని ఒక యజ్ఞం లా భావించి గత 3 దశాబ్దాలు గా కడప జిల్లా కాశినాయన మండలంలో జ్యోతి క్షేత్రంలో ఉన్న శ్రీ అవధూత కాశిరెడ్డి నాయన నిత్య అన్నదాన సత్రం లో వర్గం భేదం లేకుండా ఎవరు వచ్చిన కడుపు నిండ భోజనం పెడతారు. కాశిరెడ్డి నాయన దగ్గరకు వెళ్తే భోజనానికి ఇబ్బంది ఉండదు అన్న నమ్మకంతో రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు వేలాది గా దర్శించుకుంటారు. వచ్చిన భక్తులకు బోజన వసతితో పాటు సేద తీర్చుకొనుటకు కొన్ని భవనలను సమకూర్చారు. రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు ఏంత మంది వచ్చిన లేదనుకుండా నిత్య అన్నదాన కార్యక్రమం సేవాభావాన్ని చాటుకుంటున్నారు. తిరునాళ్ళ రోజులలో అవుతే జ్యోతి క్షేత్రంలో నాటకాలు , తోలు బొమ్మలాటలు , చెక్క భజన , కోలాటము , బుర్రకథలు , ప్రదర్శిస్తుంటారు. అంతరించిపోతున్న కళలను ప్రస్తుత తరానికి తెలియజేయాలన్న సంకల్పంతో ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేస్తునట్లు కాశిరెడ్డి నాయన నిర్వాహకులు చెబుతున్నారు. మనం మహా భారత యుద్ధం గురించి మనకు పెద్దలు చెప్పిన ఆధారంగా చేసుకుని కొన్ని వ్యాఖ్యలు తెలుసుకుందాం . . . మహా భారత యుద్ధం లో కర్ణుడు మరణించిన తర్వాత స్వర్గానికి వెళ్లాడు . అక్కడ కర్ణుడికి అన్ని సౌకర్యాలు లభించిన స్వాగత సత్కారాలు లభించాయి. ఏదీ కావాలంటే అది పొందే అవకాశం ఉంది అన్ని అందుబాటులో ఉన్నాయి . . . ఎంలాభం . . . ! కర్ణుడికి ఏదో అసంతృప్తి ఏంత తిన్న కడుపు నిండినట్లుండడం లేదు సంతృప్తి అనేది లేదు. ఎందుకు ఈవిధగా ఉంటుందో అర్థం కావడం లేదు. ఇదే మాట దేవేంద్రునికి అడిగాడు కర్ణుడు అప్పుడు దేవేంద్రుడు చిరునవ్వుతో నీవు అనేక దానాలు చేసావని అడిగినవాడికి లేదనుకుండా ఇచ్చే దానా కర్ణుడువని చెప్తారు. మరి ఇప్పుడైనా అన్నదానము చేశావా ! అని అడగగా దానికి సమాధానం లేదు. నేను ఎన్నో దానాలు చేశాను గాని అన్నదానము మాత్రం చెయ్యలేదు అన్నాడు కర్ణుడు . పోనీ అన్నం పేట్టే ఇల్లుయినా చూపించవా ! అని అడిగాడు దేవేంద్రుడు . కాస్త ఆలోచించి కర్ణుడు చెప్తాడు అవునా ఓ బీద బ్రాహ్మణుడు నా దగ్గరకు వచ్చి అన్నం పెట్టమని అడిగాడు అప్పుడు నేను



ఏదో ధ్యాసలో ఉండి నాకు అవకాశం లేక గాని అక్కడ ఆ ఇంటికి వెళ్ళు అని ఒక ఇంటిని చూపించను సరే నీవు అన్నదానము చేసిన ఇంటిని చూపించినా వేలిని నోట్లో పెట్టుకో అన్నాడు ఆ క్షణంలోనే అతని కడుపు నిండిపోయింది. అంత వరకు అసంతృప్తి మాయమైంది. ఎనలేని తృప్తి కలిగింది. ఈ కథనం ద్వారా అన్నదానము యొక్క మహత్యాం దాని ప్రాశాస్రం తెలుస్తుంది.: జ్యోతి క్షేత్రం మన అందరిది జ్యోతి క్షేత్రం ను కాపాడుకుందాం : బ్రహ్మంగారి మఠం లోని తోట్ల పల్లి సమీపంలో ఉన్న శ్రీ ఆచనంద స్వామి నిత్య అన్నదాన సత్రం పీఠాధిపతి శ్రీ విరిజానాంద స్వామి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 0 7 వ తేది జ్యోతి క్షేత్రంలో కాశిరెడ్డి నాయన ఆశ్రమాన్ని ఎలా కాపాడుకోవాలి అనే విషయం పై కార్యాచరణ కొరకు సమావేశం అయ్యారు . సమావేశంలో జిల్లా సరిహద్దుల నుంచి సుమారు 10 వేలకు పైగా భక్తులు , హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో శ్రీ విరజానంద స్వామి మాట్లాడుతూ కాశి రెడ్డి నాయన అన్నదాన సత్రలకు రూపకర్త అని పేర్కొన్నారు.రాష్ట్రంలో కాశి రెడ్డి నాయన పేరు మీద నే తమకు తెలిసి సుమారు 100 కు పైగా నిత్య అన్నదాన సత్రలు ఉన్నాయన్నారు. కాశి రెడ్డి నాయన అంతటి మహానుభావునికి ఆలయ నిర్మానికి అడ్డంకులు వచ్చాయంటే మనం అందరం ఆవేదన చెందాల్సిన విషయం ఎంతైనా ఉందని అన్నారు. కేవలం టైగర్ జొన్ నెపంతో పారెస్ట్ అధికారులు కాశి రెడ్డి నాయన దగ్గర ఉన్న చుట్టూ పక్కల నిర్మాణాలను తొలగించడం అన్యాయమన్నారు. మనం అందరం కలిసి కట్టుగా జ్యోతి క్షేత్రం ను కాపాడుకుందాం అని పిలుపునిచ్చారు. కరువు ప్రాంతం అయిన రాయలసీమ లో ఏ ప్రాంతం వెళ్లిన నిత్య అన్నదానము ఏర్పాటు అయ్యింది అంటే దాని మూలం కాశి రెడ్డి నాయన గారే అంతటి నిత్య అన్నదాన ప్రభువు కు ఇలాంటి విపత్కర పరిస్థితి రావడం దారుణం అన్నారు.: గత సంవత్సరం డిసెంబర్ 0 7 వ తేదిన బద్వేలు టిడిపి ఇంచార్జీ రితీష్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే విజయమ్మ కడప జిల్లా పర్యటనకు వచ్చిన డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి శ్రీ అవధూత కాశి రెడ్డి నాయన విశిష్టత గురించి తెలియ చేయడంతో పాటు కడప , ఒంగోలు , నెల్లూరు , కర్నూలు , అనంతపురం , ఐదు జిల్లాల పరిధిలో ఉన్న భక్తుల మనోభావాలు సంబంధించిన విషయం అన్నారు.కూటమి ప్రభుత్వము లో అయినా ఈ ఆలయానికి తగిన రక్షణ కల్పించి ఆలయ నిర్మాణం కి అటవీ శాఖ నుంచి క్లియరెన్స్ అనుమతిని ఇచ్చి సహకరించి గుడి నిర్మాణానికి, అభివృద్ధికి తోడ్పడాలని దాంతో పాటు ఆలయ నిర్మాణాలపై గతంలో ఇచ్చిన కూల్చివేతలు ఆదేశాలు రద్దు చేసి ఆలయానికి ప్రత్యేక బస్సులు మరియు నిరంతరం ప్రవేశం రహదారి నిర్వహణకు అనుమతులు మంజూరు చేయాలని కోరారు అలాగే గత సంవత్సరం డిసెంబర్ 18 వ తేదిన డిల్లీలో కేంద్ర అటవీ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్ ను బద్వేల్ టిడిపి



ఇంచార్జీ రితీష్ రెడ్డి , రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ , కేంద్ర ఉక్కు బారి పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ జ్యోతి క్షేత్రం అభివృద్ధి కోసం అటవీ అనుమతులు ఇవ్వాల్సిందిగా కోరడం జరిగింది. భక్తుల మనోభావాలు గౌరవించి అటవీ మరియు వణ్య ప్రాణాలు చట్టాలకు , కట్టుబడి పర్యావరణ ప్రమాణాలకు అనుగుణంగా ఆలయ అధికారులు ప్రతిపాదించిన 3.7 హెక్టార్లలో భూమిని ఆలయానికి కేటాయించ వలసిందిగా కోరారు. అటవీ శాఖ పరిధిలో కాశి రెడ్డి నాయన ఆలయ నిర్మాణం , మరియు చుట్టు అన్న కట్టడాలు ఏంత ఆక్రమించుక్కుంటే అంత రెండింతలు ఆలయ నిర్వాహకులు అటవీ శాఖకు ఇవ్వటానికి ముందుకు వచ్చిన అటవీ శాఖ అందుకు సముకుంగా లేరన్నారు.: గతంలో వైఎస్ ఆర్ పార్టీ అధికారంలో ఉన్నపుడు పలు దఫాలుగా కడప ఎంపి వైఎస్ అవినాష్ రెడ్డి , స్థానిక వైఎస్ ఆర్ పార్టీ నాయకులు ఆలయ నిర్వాహకులు , కేంద్ర అటవీ శాఖ మంత్రిని కాశి రెడ్డి నాయన ఆలయ నిర్మాణం , నిత్య అన్నదాన కార్యక్రమం గురించి తెలియ చేసారు.: నెలకు ఒక సారి వచ్చి జ్యోతి క్షేత్రంలో కాశిరెడ్డి నాయన ఆలయం సమీపంలో ఉన్న పలు సత్రాలను , కట్టడాలను ఫారెస్ట్ అధికారులు రెవిన్యూ అధికారులు ,పోలీసుల బలగాల సహాయంతో ఆలయ చుట్టూ పక్కల ఉన్న కట్టడాలను బుల్డోజర్ల సహాయంతో తొలగిస్తున్నారు . భక్తులు. చుట్టు పక్కల గ్రామాలు వరికుంట్ల , బాలాయపల్లి , గంగానపల్లి , నాయుని పల్లి తదితర గ్రామాల వారు బ్రహ్మంగారి మఠం శ్రీ అచనాంద ఆశ్రమము పీఠాధిపతులు శ్రీ విరిజానంద స్వామి వారు బుల్డోజర్ కు శుక్రవారం అడ్డుపడ్డిన ఫలితం లేకుండా పోయింది. అటవీ శాఖ నుంచి పలు మార్లు ఆలయ నిర్వాహకులకు నోటీసులు ఇచ్చినట్లు సమాచారం . నోటీసులకు అనుగుణంగానే ఫారెస్ట్ అధికార్లు జ్యోతి క్షేత్రంలో శ్రీ అవధూత కాశి రెడ్డి నాయన ఆలయం సమీపంలో ఉన్న చుట్టుపక్కల నిర్మాణలను కూల్చడం జరుగుతుంది. అటవీ శాఖ వారు కూడా తొందర పాటు నిర్ణయాలు తీసుకోకూడదు ఎందుకు అనగా శ్రీ అవధూత కాశి రెడ్డి నాయన ఆలయ నిర్మాణం మరియు నిత్య అన్నదాన కార్యక్రమం కాబట్టి భక్తుల మనోభావాలుకు సంబంధించిన విషయం కాబట్టి ఫారెస్ట్ అధికార్లు కూడా కొంత సమన్వయం పాటించాల్సిన అవసరం ఉన్నది. ఏదీ ఏమైనా మన ప్రాంతంలో ఉన్న రాజకీయ నాయకులు , కాశి రెడ్డి నాయన భక్తులు , అన్ని వర్గాల ప్రజలు కలిసి కట్టుగా జ్యోతి క్షేత్రంలో ఉన్న శ్రీ అవధూత కాశి రెడ్డి నాయన ఆలయమును కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

## ఎస్ఎంసి విద్యాసంస్థలు ఆసుపత్రి ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు

◆ వివిధ గ్రామాల్లోని మహిళలకు విద్యార్థులకు సైకిళ్ళు కుట్టు మిషన్లు అందజేత





**దెందులూరు మార్చి 8 నవభూమి:**అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో భాగంగా లైన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఏలూరు జిల్లా గవర్నర్ పి జె ఎం ఎఫ్ కాకరాల వేణుబాబు. ఏలూరు విజన్ లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ జరజాపు రంగారావు సంవత్సర అధికారి క పర్యటనలో భాగంగా ఎస్ఎంసి విద్యాసంస్థలు ఆసుపత్రుల సహకారంతో జిల్లాలోని వివిధ గ్రామాల్లో మహిళలకు విద్యార్థిని విద్యార్థులకు కుట్టు మిషన్లు సైకిళ్లు వారికి కావలసిన విద్య ఉపకరణాలు అందజేశారు. పెదవేగి మండలంలోని ప్రకాష్ నగర్ లోని డిసాలెస్ విభిన్న ప్రతిభావంతుల పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులకు నూతన వస్త్రాలను విద్య ఉపకరణాలను ఎస్ఎంసి విద్యాసంస్థల అధినేత చుక్క అవినాష్ రాజు ఆధ్వర్యంలో గవర్నర్ కాకరాల వేణు బాబు చేతుల మీదుగా అందజేశారు. రాయన్నపాలెంలోని మండల పరిషత్ పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు బ్యాగులను స్పోర్ట్స్ వస్త్రాలను అందజేశారు. అనంతరం పెదవేగి లోని నూతనంగా నెలకొల్పిన ఎస్ ఎం సి వైద్యశాలలో సుమారు వందమందికి పైగా పేదలకు ఎస్ ఎం సి ఆసుపత్రి సహకారంతో కళ్ళజోళ్లను అందజేశారు. అలాగే తంగెళ్లమూడిలో గల సెయింట్ ఆంథోనీ పాఠశాలలో పేద మహిళలకు కుట్టు మిషన్లను దూర ప్రాంతం నుండి పాఠశాలకు విచ్చేసే విద్యార్థులను విద్యార్థిని విద్యార్థులకు సైకిలను అందజేశారు ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి విద్యాసంస్థల డైరెక్టర్ పావని చుక్క ఎస్ఎంసి ఆసుపత్రి, వైద్యురాలు ధన్యరాజు చుక్క ఆసుపత్రి ఆసుపత్రి కోఆర్డినేటర్ గోపాలకృష్ణ, లైన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా సభ్యులు, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఎంసి విద్యాసంస్థల అధినేత చుక్క అవినాష్ రాజు. ఏలూరు విజన్ లైన్స్ క్లబ్ గవర్నర్ కాకరాల వేణుబాబు మాట్లాడుతూ పెదవేగితోపాటు ఏలూరు జిల్లా వ్యాప్తంగా విద్య వైద్యం సేవా కార్యక్రమాలు విస్తృతంగా చేస్తున్నామని ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అనే మదర్ తెరిసా ఆశయాలకు అనుగుణంగా తమ విద్యా సంస్థలు ఆసుపత్రి ద్వారా సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళుతున్నామని అవినాష్ రాజు అన్నారు.

## మహిలమ్మ తల్లుల భాగస్వామ్యం లేనిదే సమాజ మనుగడ సాధ్యం కాదు

**గుడివాడ మార్చి 08నవభూమి:** అన్ని రంగాల్లో 60% భాగస్వామ్యం ఇవ్వడమే కాక....మహిలమ్మ తల్లుల ప్రగతికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు.గుడివాడ పట్టణంలో ఘనంగా జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శనివారం పాల్గొన్నారు. ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ మరియు రైల్వే స్టేషన్ రోడ్డులోని ఎస్కేపి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే రాము ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశాల్లో ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ....మహిళల ఎదుగుదలకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత నిస్తుందన్నారు.ఆడపిల్లల ఉన్నతికి చేసే కార్యక్రమాలలో తాను భాగస్వామ్యం అవుతాననీ పేర్కొన్నారు. తల్లి మాదిరిగానే కుటుంబంలోని మరియు సమాజంలోని మహిళలను గౌరవించడం మనందరి బాధ్యత అని ఎమ్మెల్యే రాము అన్నారు.ముఖ్యంగా కుటుంబంలోని మహిళలకు స్వతంత్రం ఇచ్చి వారికి ఆసక్తి ఉన్న రంగంలో ఎదగడానికి మనం ఆసరా ఇవ్వాలని తల్లిదండ్రులకు సూచించారు. ప్రధానంగా ఆడపిల్లల చదువులు ప్రతి తల్లిదండ్రులు తప్పకుండా ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు. ప్రపంచంలో అనేక అంతర్జాతీయ గుర్తింపు పొందిన కంపెనీలు మహిళల సారథ్యంలో నడుస్తున్నాయి అంటే వారి ప్రతిభ ఎంత గొప్పదో అర్థం చేసుకోవచ్చన్నారు. ప్రపంచం ఇంత ముందుకు పోతున్న దురదృష్టవశాత్తు ఇంకా కొన్ని ప్రాంతాల్లో ఇంటర్ విద్య తర్వాత పెళ్లిళ్లు చేయడం, అనాగరికం.. దురాచారంతో సమానమని ఎమ్మెల్యే రాము ఆవేదన వ్యక్తం చేశారు.పాఠ్యపుస్తకాల్లో కూడా ఇంటి పనులు అనగానే ఆడపిల్లల బొమ్మలు వేయడాన్ని ఇటీవల జరిగిన ఒక సమావేశంలో మంత్రి లోకేష్



ప్రస్తావించారని, ఇంటి పనులు అంటే స్త్రీ పురుషులు ఇద్దరు కలిసే చేస్తారని మంత్రి లోకేష్ చెప్పారని ఎమ్మెల్యే రాము అన్నారు. ఆయన సూచనలు మేరకు పాఠ్య పుస్తకాల్లో కూడా మార్పులు రానున్నాయని ఎమ్మెల్యే రాము తెలిపారు.వ్యక్తిగతంగా నా కుటుంబంలో మహిళలకు స్వతంత్రం ఇస్తూ ప్రోత్సహించానని ఎమ్మెల్యే రాము అన్నారు . ఉన్నతికి చేరుకున్న మహిళలు, సమాజానికి ఉపయోగపడే పనుల్లో భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే రాము పిలుపునిచ్చారు. వేడుకల్లో భాగంగా వివిధ రంగాల్లో నిష్ణాత్తులైన మహిళలను సత్కరించిన ఎమ్మెల్యే రాము, మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక, క్రీడా పోటీల్లో విజేతలకు ఎమ్మెల్యే రాము బహుమతులు అందజేశారు.మహిళా దినోత్సవ వేడుకల్లో గుడివాడ ఎన్జీవోస్ అసోసియేషన్ మహిళా విభాగ అధ్యక్షురాలు వాణి,కోశాధికారి జయంతి, ప్రముఖ వైద్యురాలు డా.సుగుణవతి, సామాజికవేత్త కొండపల్లి చంద్రశేఖర్ రెడ్డి,ఎంపిడిఓ విష్ణు ప్రసాద్, గుడివాడ ఎన్జీవో అధ్యక్షుడు కేపి రావు, కార్యదర్శి జి రాజేంద్రప్రసాద్, జిల్లా నాయకులు షేక్ ఫరీద్ బాషా... ఎస్కేపి ఫౌండేషన్ ఆర్గనైజర్ తార, రాజ్ కుమారి శాంత కుమారి, మాజీ కౌన్సిలర్ కోటా శ్రీ రంజని,టిడిపి నాయకులు బొంబాయి శీను, ధారా రమేష్, పెద్ద సంఖ్యలో మహిళా ఉద్యోగులు, వివిధ రంగాలకు చెందిన మహిళలు పాల్గొన్నారు.

## ఆరుద్ర నక్షత్రా దర్శనానికి పోటెత్తిన భక్తులు





**ఉప్పలగుప్తం(నవభూమి) :**ఉప్పలగుప్తంలో అత్యంత అరుదైన పశ్చిమ ముఖంగా ప్రముఖ దేవాలయంలో వేయించి ఉన్న శ్రీ పార్వతి మల్లేశ్వర స్వామి ఆలయంలో ప్రతినెల వచ్చే ఆరుద్ర నక్షత్ర పర్వదిన సందర్భంగా శనివారం తెల్లవారుజామునండి స్వామి వారికి విశేష పూజా కార్యక్రమం మరియు అమ్మవారికి కుంకుమ పూజ జరిగింది ఈ కార్యక్రమంలో అశేషమైనభక్తులు వచ్చి పాల్గొనడం జరిగింది. ఆలయ అర్చకులు భైరవ బోట్ల వెంకట సుబ్రహ్మణ్యం శర్మ ఆధ్వర్యంలో ప్రతినెల ఈ కార్యక్రమం జరుగుతుందని ప్రతి ఒక్కరి కార్యక్రమంలో పాలుపంచుకోవాలని ఆలయ సుబ్రహ్మణ్య శర్మ తెలియజేయడం జరిగింది.

## ఉక్కులో 250 మంది కాంట్రాక్టు కార్మికుల తొలగింపు

**విశాఖ-నవభూమి :**విశాఖ స్టీల్ ప్లాంటులో శుక్రవారం సుమారు 250 మంది కాంట్రాక్టు కార్మికులను తొలగించినట్టు తెలిసింది. వారి బయోమెట్రిక్‌ను యాజమాన్యం క్యాన్సిల్ చేసింది. దీంతో శనివారం నుంచి విధులకు వెళ్లేందుకు అవకాశం ఉండదు. కాంట్రాక్టు కార్మికులను ఎలా తొలగిస్తారని ఉన్నతాధికారులను కార్మిక నాయకులు అడిగితే తమకు ఏమి తెలియదని సమాధానం ఇచ్చారు. కార్మికుల్లో 30 శాతం మేర తగ్గించాలని కాంట్రాక్టర్‌లకు మూడు రోజుల క్రితం యాజమాన్యం సూచించింది. అయితే కాంట్రాక్టర్‌లు మాత్రం తాము కార్మికులను తొలగించబోమని, ఏ నిర్ణయమైనా ప్లాంటు యాజమాన్యమే తీసుకోవాలని చెప్పారు. ఈ నేపథ్యంలో శుక్రవారం 250 మంది కాంట్రాక్టు కార్మికుల బయోమెట్రిక్‌ను నిలిపివేసినట్టు సమాచారం. ఒక్కసారే కాకుండా రోజుకు కొంతమందిని తొలగించాలని యాజమాన్యం భావిస్తున్నట్టు తెలిసింది. కాంట్రాక్టు కార్మికుల తొలగింపు దుర్మార్గమని, దీనిపై పోరాటం చేస్తామని కార్మిక సంఘ నాయకులు పేర్కొన్నారు. ఇదిలావుండగా తాజా పరిణామాలతో ప్లాంటులో ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు.ఉక్కు ఆపరేషన్స్ డైరెక్టర్‌గా సలీమ్ పురుషోత్తమన్ రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (ఆర్ఐఎన్ఎల్-విశాఖ ఉక్కు కర్మాగారం) ఆపరేషన్స్ డైరెక్టర్‌గా సలీమ్ జి పురుషోత్తమన్‌ను కేబినెట్ నియామకాల కమిటీ నియమించింది. ఆయన ప్రస్తుతం బ్రైట్ వైట్ కంపెనీలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. సలీమ్ 2026 మే 31 వరకూ ఆర్ఐఎన్ఎల్‌లో డైరెక్టర్ విధులు నిర్వహిస్తారు. ఎండలు పెరుగుతున్నందున ఈనెల 15 నుంచి ప్రభుత్వ పాఠశాలలను ఒంటి పూట నిర్వహిస్తారు.

# పారదర్శకంగా 18 మద్యం షాపుల లాటరీ

**భీమవరం-నవభూమి:**రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో గీత కులాలకు కేటాయించిన మద్యం షాపు లు కేటాయింపు ప్రక్రియను అర్జీదారుల సమక్షంలో పారదర్శకంగా లాటరీ పద్ధతి ద్వారా పూర్తి చేశామని జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్‌రెడ్డి తెలిపారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా ప్రోహిబిషన్, ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని గీత కులాలకు కేటాయించిన 18 మద్యం షాపులకు లాటరీ ప్రక్రియను టోకెన్ల ద్వారా స్వయంగా ఆయన లాటరీ తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా వాయిదా పడిన గీత కులాల మద్యం షాపుల కేటాయింపుల లాటరీ ప్రక్రియ పారదర్శకంగా పూర్తి చేశామన్నారు. జిల్లాలోని 18 మద్యం షాపుల కోసం మొత్తం 478 దరఖాస్తులు అందాయని, ఈ లాటరీ ద్వారా 18 షాపులు కేటాయించామని, రెండు నెలలు ఫీజు రూ.95,83,333 రుసుం జమ చేసిన తరువాత షాపులను కేటాయిస్తామన్నారు. శెట్టిబలిజ%-%10, గౌడ%-%5, గౌడ్‌ల%-%2, శ్రీశయన ఒక షాపును కేటా యించామన్నారు. మొత్తం 478 దరఖా స్తులకు గాను రూ.9 కోట్ల 56 లక్షలు నాన్ రిఫండబుల్ కింద ప్రభుత్వానికి జమ అయిందన్నారు. మొత్తం ప్రక్రియ వీడియో లైవ్ స్ట్రీమింగ్ ఇవ్వడంతో పాటు, పక్కాగా రికార్డు చేశామన్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ అసిస్టెంటు కమిషనరు కేవీ నాగప్రభుకుమార్, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంటు డాక్టర్ ఆర్.ఎస్ కుమారేశ్వరన్, సహాయ ఎక్సైజ్ అధికారి ఆర్‌వీ ప్రసాద్‌రెడ్డి, ఎక్సైజ్ శాఖ, పోలీసులు, అర్జీదారులు పాల్గొన్నారు.



## టీడీఆర్‌ల జారీలో అవకతవకలు

**విశాఖపట్నం-నవభూమి :**మాజీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ గత ప్రభుత్వ హయాంలో అక్రమంగా టీడీఆర్‌లు తీసుకుని ప్రభుత్వ ఖజానాకు భారీ నష్టాన్ని కలిగించారని తూర్పు నియోజకవర్గ శాసనసభ్యుడు వెలగపూడి రామకృష్ణబాబు ఆరోపించారు. శుక్రవారం అసెంబ్లీలో టీడీఆర్‌ జారీపై జరిగిన చర్చలో నగరానికి చెందిన ఎమ్మెల్యేలు వెలగపూడి, పల్లా శ్రీనివాసరావు, పి.గణబాబు, పి.విష్ణుకుమార్‌రాజులు పాల్గొన్నారు. సిరిపురం జంక్షన్‌లో సీబీసీఎన్‌సీ స్థలంలో ఫైవ్ హెల్సెర్‌కు టీడీఆర్ ఎలా ఇచ్చారని ఈ సందర్భంగా వెలగపూడి ప్రశ్నించారు. రోడ్డు విస్తరణలో ఆ స్థలంలో కొంత భూమి పోతుందని పేర్కొంటూ రూ. 60 కోట్ల విలువైన టీడీఆర్‌లు తీసుకున్నారన్నారు. కాకినాడలో టీడీఆర్ జారీ వ్యవహారంలో తహసీల్దారును సస్పెండ్ చేశారని, అదేవిధంగా సీబీసీఎన్‌సీ భూముల్లో అక్రమాలు జరిగాయన్నారు. గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కొందరు వైసీపీ పెద్దలకు భారీగా సొమ్ములు ముట్టజెప్పిన తరువాతే సీబీసీఎన్‌సీ స్థలంలో భవన నిర్మాణానికి అనుమతులు, టీడీఆర్‌లు జారీ అయ్యాయన్నారు. దీనిపై మునిసిపల్ మంత్రి నారాయణ స్పందిస్తూ టీడీఆర్ జారీపై విచారణకు ఆదేశించామన్నారు. రాజీవ్ స్వగృహ స్థలం వెనక్కి తీసుకోవాలి ఎండాడలో రాజీవ్ స్వగృహకు కేటాయించిన స్థలాలను తిరిగి వెనక్కి తీసుకుని ప్రభుత్వమే వినియోగించుకోవాలని ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు కోరారు. అక్కడ ఇళ్ల నిర్మాణాలకు 2007లో 47 ఎకరాలు కేటాయించగా, 11,296 మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. ప్రతి ఒక్కరూ రూ.ఐదు వేల వంతున చెల్లించారన్నారు. వారిలో 3,311 మందికే డబ్బులు తిరిగి ఇచ్చారన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పుడు గజం రూ.60 వేల ధర ఖరారు చేసి కొన్ని ప్లాట్లు అమ్మకానికి పెట్టగా వైసీపీ నాయకులంతా కుమ్మక్కై గజం రూ.60,500కు దక్కించుకున్నారని ఆరోపించారు. ఇంకా మిగిలిన ప్లాట్లు అమ్మకం కోసం అధికారులు ఇటీవల వరకూ యత్నించారని, ఈ విషయం మంత్రి దృష్టికి తీసుకెళ్లామని గుర్తుచేశారు. భూముల విలువ పెరిగినందున వేలం రద్దు చేసి ప్రభుత్వ వినియోగానికి అనువుగా నిర్ణయం తీసుకోవాలని కోరారు.

## సవాళ్లను ఎదుర్కొంటూ ముందుకు సాగడమే..

**విశాఖపట్నం-నవభూమి:**"పురుషులతో సమానంగా మహిళలు రాణిస్తున్నారంటే దాని వెనుక ఎంతో శ్రమ దాగి ఉంటుంది. ఏ మహిళ జీవితమూ కనిపిస్తున్నంత సులభంగా ఉండదు. కుటుంబాన్ని చక్కదిద్దుకుంటూ, వృత్తిగత జీవితంలోనూ ఉన్నత స్థానాలను అధిరోహించడం సాధారణ విషయం కాదు." అని ఆంధ్ర మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేవీఎస్‌ఎం సంధ్యాదేవి పేర్కొన్నారు. వందేళ్ల చరిత్ర కలిగిన ఆంధ్ర మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్‌గా ఆమె కొద్దిరోజుల కిందట బాధ్యతలను చేపట్టారు. శనివారం (మార్చి 8వ తేదీ) అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని డాక్టర్ సంధ్యాదేవిని 'ఆంధ్రజ్యోతి' పలకరించగా మహిళలకు సంబంధించిన అనేక అంశాలపై మాట్లాడారు. ఆ వివరాలు ఆమె మాటల్లోనే...ఎమోషనల్ సపోర్ట్ అవసరం మహిళలు వృత్తిపరమైన వ్యవహారాల్లో పురుషులతో సమానంగా రాణిస్తూనే మరోవైపు భార్యగా, తల్లిగా, కోడలిగా, అత్తగా అనేక పాత్రలను పోషించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో అనేక సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తున్నది. ముఖ్యంగా వివాహం, పిల్లలు పుట్టిన తరువాత తీవ్రమైన ఒత్తిడి, యాంగ్జయిటీ వంటి సమస్యలు వేధిస్తుంటాయి. వాటిని బ్యాలెన్స్ చేసుకుంటూ ముందుకుసాగడం సాధారణ విషయం కాదు. ఈ క్రమంలో కుటుంబం నుంచి ఎమోషనల్ సపోర్ట్ అత్యంత కీలకం. అప్పుడే వృత్తి, వ్యక్తిగత జీవితం సాఫీగా సాగేందుకు అవకాశం ఉంటుంది. కానీ, అనేక కుటుంబాల్లో ఈ భరోసా మహిళలకు దక్కడం లేదు. ఎంతోమంది మహిళలు జీవన ప్రయాణాన్ని అత్యంత క్లిష్టంగా ముందుకు సాగించాల్సిన స్థితిలో ఉన్నారు. ఆర్థిక ఇబ్బందులే కాకుండా కుటుంబపరమైన అవరోధాలు వారిని మరింత కుంగుబాటుకు గురిచేస్తున్నాయి. ఈ విషయంలో భిన్నమైన ఆలోచనలను కుటుంబ సభ్యులు కలిగి ఉండడం దురదృష్టకరం. కుటుంబ సభ్యుల సహకారం ఉంటేనే సవాళ్ల ప్రయాణం సాఫీగా సాగుతుంది.

## నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదు

**నవభూమి :**పాడేరు మీ కోసం కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన వినతులు, ఫిర్యాదుల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ ఏఎస్.దినేశ్‌ఉమార్ ఆదేశించారు. ఐటీడీఏ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మీ కోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్‌ఎస్) కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించనని అధికరులను హెచ్చరించారు. వినతుల పరిష్కారంపై క్షేత్రస్థాయి సిబ్బందితో సమీక్షించాలని సూచించారు. రెవెన్యూ పరమైన సమస్యలపై సంబంధిత అధికారులు తమ సిబ్బందితో సమీక్షించాలన్నారు. మీకోసంలో 143 వినతులు స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో నిర్వహించిన మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వినతులు వెల్లువెత్తాయి. కలెక్టర్ ఏఎస్.దినేశ్‌కుమార్, జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎంజే.అభిషేక్‌గౌడ, సబ్ కలెక్టర్ శౌర్యమన్‌పటేల్, జిల్లా రెవెన్యూ అధికారి కె.పద్మలత.. ప్రజల 143 వినతులను స్వీకరించారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో నెల రోజుల అనంతరం నిర్వహించిన కార్యక్రమం కావడంతో ప్రజలు అధిక సంఖ్యలో వినతులు సమర్పించారు. రహదారుల నిర్మాణం, తాగునీటి సమస్యలు, అటవీ హక్కు పత్రాలు మంజూరు, భూ సమస్యలు, గృహాల మంజూరుకు సంబంధించి అధికంగా అర్జీలు అందాయి. హుకుంపేట మండలం మత్స్యపురం సర్పంచ్ చంద్రన్నపాత్రుడు.. తమ గ్రామంలో 100 మంది సాగులో వున్న పోడు భూములను సర్వే చేసి 40 మందికి మాత్రమే పట్టాలు పంపిణీ చేశారని, మిగిలిన వారికి కూడా పట్టాలు పంపిణీ చేయాలని కోరారు. చింతపల్లి మండలం లోతుగెడ్డకు చెందిన పాంగి అప్పారావు తనకు ఇల్లు మంజూరు చేయాలని కోరారు. పెదబయలు మండలం పెదకోడాపల్లి పంచాయతీ వలుగుపల్లి గ్రామానికి చెందిన అర్లాబు నాగేశ్వరరావు.. తన కాఫీతోట చుట్టూ రాతి గట్టు నిర్మించాలని అర్జీ అందజేశారు.



## మహిళ అన్ని రంగాల్లో ఎదగాలి :ఫౌండేషన్ చైర్మన్ రజిని





**ఉప్పలగుప్తం (నవభూమి) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా భట్నవిల్లి గ్రామపంచాయతీ సమావేశపు హాలు నందు మాతా రమాబాయి అంబేద్కర్ ఫౌండేషన్ చైర్ పర్సన్ శ పుణ్యమంతుల రజని మరియు గ్రామ సర్పంచ్ శ్రీమతి తిరుకోటి సుజాత ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన సమా వేశానికి అధ్యక్షత వహించిన పుణ్యమంతుల రజని మాట్లాడుతూ మహిళలందరూ సమానత్వం కోసం పోరాడాలని, అన్ని రంగాల్లోనూ ముందుకు వెళ్లాలని , ప్రతీ మహిళ పిల్లల పట్ల ఎంతో బాధ్యతగా వ్యవహరించి మెరుగైన సమాజం కోసం కృషి చేయాలని హాజరైన సభ్యులకు, మహిళలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భట్నవిల్లి గ్రామంలో మహిళలందరికీ స్ఫూర్తిగా నిలిస్తూ వివిధ రంగాలలో రాణిస్తున్న తొలి మహిళా శతావధాని శ్రీమతి ఆకెళ్ళ బాలభాను, తొలి మహిళా ఉపాధ్యాయు రామోసుగంటి లక్ష్మీ సత్యవతి మహేశ్వర రావు, తొలి తెలుగు ఉపాధ్యాయురాలు తొత్తరమూడి వరలక్ష్మి కృపావరం, తొలి మహిళా సర్పంచ్ శ్రీమతి ఇళ్ల లక్ష్మీ సత్యవతి, రెండవ, మూడవ మహిళా సర్పంచులైన శ్రీమతి నేదునూరి పెద్దింట్లమ్మ వెంకట్రావు, శ్రీమతి తిరుకోటి సుజాత ఆనందరావు, తొలి మహిళా ఎంపీటీసీ శ్రీమతి తొత్తరమూడి మరియమ్మ వెంకటేశ్వరరావు, మరియు రంగరాయ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించిన తొలి విద్యార్థిని కుమారి యనమదల జాహ్నవి భావనను, ఆమె తల్లిదండ్రులు శ్రీ యనమదల షణ్ముఖ శ్రీనివాస రావు, శ్రీమతి అన్నపూర్ణ దంపతులను ఫౌండేషన్ తరపున ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళలు మరియు ఫౌండేషన్ సభ్యులు , సచివాలయ మహిళా సిబ్బంది మరియు గ్రామ పెద్దలు ఇళ్ల శివరాం, వార్డు మెంబర్ పండు సత్తిబాబు, గుత్తాల వెంకటేశ్వరరావు, పంచాయతీ సిబ్బంది తదితరులు అనంతరం ఉప్పలగుప్తం మండలం జగ్గరాజుపేటలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకల్లో భాగంగా గ్రామ సర్పంచ్ శ్రీమతి ఇసుకపట్ల జయమణి రఘుబాబు మరియు మాతా రమా అంబేద్కర్ ఫౌండేషన్ చైర్ పర్సన్ శ్రీమతి పుణ్యమంతుల రజని ఆధ్వర్యంలో మహిళా చైతన్య సదస్సు మరియు మహిళలకు వివిధ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కూడా అధ్యక్షురాలు రజని మాట్లాడుతూ అన్ని రంగాలలోని మహిళలు చైతన్యవంతులు కావాలని సమ సమాజ స్థాపనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వివిధ పోటీలలో విజేతలైన మహిళలకు సర్పంచ్ జయమణి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చల్లపల్లి ఫౌండేషన్ సభ్యులు మరియు జగ్గరాజుపేట మహిళలు పాల్గొన్నారు.

### పరిటాల కుటుంబం సొంత డబ్బులు ఖర్చు చేసి

# పేరూరు డ్యామ్‌కు నీరు తీసుకొచ్చారా?

- ◆ తోపుదుర్తి ప్రకాష్ రెడ్డిని రాజకీయంగా ఆర్థికంగా అణచివేయాలనే దురాలోచన
- ◆ మహిళా దినోత్సవం రోజున ఓ మహిళ గురించి నిజాలు మాట్లాడాల్సి వస్తోంది



**అనంత పురం మార్చి 08 నవభూమి :**పరిటాల కుటుంబం సొంత డబ్బు ఖర్చు చేసి పేరూరు డ్యాంకు నీళ్లు తీసుకొచ్చారా?. పేదలకు లక్షా 80 వేలతో ఇల్లు కట్టాలనే ప్రయత్నం మీ కుటుంబం చేసిందా? మీరు చేయలేనటువంటి ఎన్నో మంచి కార్యక్రమాలను మీ ప్రత్యర్థి అయిన తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి చేసి చూపించాడు అని వైసిపి నేత రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం తన నివాసంలోని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మాట్లాడారు. పేరూరు డ్యాంకు నీళ్లు ఇవ్వాలంటే కొత్త గా ఏ స్కీమ్ అవసరం లేదని, హంద్రీ నీవా, మడకశిర బ్రాంచ్ కెనాల్ నుంచి రొద్దం మండలంలోని పెన్నానది మీదుగా డ్యాంకు నీళ్లు తీసుకురావచ్చని తాము చెప్పినా వినడం లేదు. 2018లో జీడిపల్లి నుంచి పేరూరు డ్యాంకు నీళ్లు తీసుకొచ్చేందుకు కాలువ నిర్మాణానికి టెండర్లు పిలిపించి 2019లో పనులు ప్రారంభించారు. ముందుగానే కాంట్రాక్టర్ నుంచి కమీషనుల దండుకున్నారు. అయితే ఒక రూపాయి కూడా నిధులు తేలేదు. నేను ఎంఎల్ఏ అయిన తర్వాత వారికి సంబంధించిన కాంట్రాక్టర్‌కు 170 కోట్ల రూపాయలు నిధులు ఇప్పించా. పనులు కూడా వేగవంతంగా చేయించాం. కాలువ నిర్మాణానికి భూసేకరణ చేసి, పంపు హౌస్‌ల నిర్మాణాలు, బ్రిడ్జి నిర్మాణాలు చేసి, సంపూర్ణంగా పనులు పూర్తయి పేరూరు డ్యాంకు నీళ్లు ఇవ్వాలంటే కనీసం పదేళ్లు పడుతుందని భావించి అప్పటిదాకా ఈ ప్రాంత రైతులను ఎండబెట్టడం సరికాదని, రైతుల ఆకాంక్ష వెంటనే నెరవేర్చాలనే ఉద్దేశంతో అప్పటి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డితోమాట్లాడి ప్రత్యేకంగా మడకశిర బ్రాంచ్ కెనాల్ నుంచి డ్యాంకు ఒక టిఎంసి నీళ్లు తీసుకొచ్చేందుకు జి ఓ తెచ్చాం. ఆ తర్వాత ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి తీసుకోకుండా దాతలు, రైతుల సహకారంతో 45 కిలోమీటర్ల మేర కాలువ నిర్మాణం చేసి డ్యాంకు నీళ్లు తీసుకొచ్చాం. ప్రస్తుతం శ్రీశైలం డ్యాంలో పుష్కలంగా నీళ్లున్నాయి. చంద్రబాబుతో పరిటాల కుటుంబం సన్నిహితంగా ఉంటోంది. పేరూరు డ్యాంకు నీళ్లు తీసుకొచ్చేందుకు అవకాశాలు పుష్కలంగా ఉన్నా ఏరోజూ అసెంబ్లీలో కనీసం మాట్లాడకపోవడం ఏమిటి?. ముఖ్యమంత్రిని అడగలేదు. మంత్రి లోకేష్‌నూ అడగిందిలేదు. జీడిపల్లి నుంచి గొల్లపల్లి రిజర్వాయర్ నింపి మడకశిర బ్రాంచ్ కెనాల్‌కు నీళ్లు వదిలే సమయంలో రిపేరీల పేరుతో డ్యాంకు ఉన్న గేట్లుతీయించారు. రిపేరీలున్నాయని వచ్చే ఏడాది నీళ్లిస్తామంటూ కట్టుకథలు చెబుతున్నారు. డ్యాంకు నీళ్లు వస్తే దిగవనున్న రైతులు బాగుపడుతారు. తనకు ఒక రూపాయి కూడా లాభం లేదనే పరిటాల సునీత తత్వం రైతులకు బోధపడింది. నేను ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు పిఎబిఆర్ నుంచి 90 కోట్లతో తాగునీటి పైపులైను పనులు తీసుకొచ్చాం. నేను ఎమ్మెల్యే గా ఉన్న కాలంలోనే దాదాపు 60 కోట్ల పనులు కూడా పూర్తయ్యాయి. మీరు వచ్చిన తర్వాత ఒక రూపాయి కూడా ఆ కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించలేదు. పైగా కమీషన్‌ను దండుకునేందుకు వారిని పిలిపించి బెదిరింపులకు గురి చేశారు. అనేక గ్రామాలకు తాగునీటి కష్టాలు తీర్చాలనే ఉద్దేశాన్ని నెరవేర్చకుండా అడ్డుకున్నారు. ఆమె గతంలో ఎంఎల్ఏ, మంత్రిగా పని చేసినా ఏరోజూ పిఏబిఆర్ నుంచి ఆత్మకూరు, అనంతపురం రూరల్ మండలాలకు తాగునీరు తీసుకొద్దామనే ఆలోచన ఏరోజూ చేయలేదు. కమీషన్ల కోసం ఇప్పుడు హంద్రీ నీవా రెండోదశ కాలువ లైనింగ్ పనులపై పడ్డారు. ఇంకా 140 రోజులు శ్రీశైలం డ్యాం నుంచి కృష్ణాజలాలు తీసుకొచ్చే అవకాశం ఉన్నా...ఇప్పటికే నీటి సరఫరాను నిలిపేశారు. పేరూరు డ్యాంను ఎండబెట్టి, చెరువులను ఎండబెట్టి మీ జేబులను మాత్రం కమీషన్లతో నింపుకుటారా?. మహిళా దినోత్సవం రోజు ఓ మహిళ గురించి నిజాలు మాట్లాడాల్సి వస్తోంది. ఆమె ఏమ్మెల్యే అయిన తర్వాత అనంతపురం నగరం, రూరల్ పరిధిలోని 7500 మంది మహిళల ఇంటి కలను చిదిమేశారు. ఇళ్ల నిర్మాణాలు జరగకుండా అడ్డుకున్నారు. గెలిచిన తర్వాత తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిని ఆర్థికంగా, రాజకీయంగా అణిచివేయాలనే దురాలోచనతో రాష్ట్రంలోని 50 వేలమంది మహిళలను ఇబ్బంది పెడుతున్నారు. 50 వేల ఇళ్ల నిర్మాణాలను నిలబెట్టారు. వారందరి సొంతింటి కల చిదిమేశారు. ఒక మహిళగా చేయకూడని పని చేశారు. ఈ 9 నెలల్లో ఏమైనా సాధించారా? ఏమీలేదు. ఇళ్ల నిర్మాణం పూర్తయిన తర్వాత క్వాలిటీ చెక్ చేయాలి. ఇళ్ల నిర్మాణ పనులు జరగకుండా అనవసరంగా కాలయాపన చేస్తూ తమను ఆర్థికంగా ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారంటూ రాక్రీట్ సంస్థ కోర్టుకు వెళ్తే...మీ చేతకాని ప్రభుత్వం ఇప్పటిదాకా కనీసం కౌంటర్ వేయలేదు. రాక్రీట్ సంస్థ వాదనలను విన్న జడ్జి కౌంటర్ దాఖలు చేయమని కోరగా గడువు మీద గడువు తీసుకుంటూ వాయిదా వేస్తున్నారు. ఒక హియరింగ్‌లో ఇళ్ల నిర్మాణాలు పూర్తి కాకుండానే విజిలెన్స్ విచారణ ఏంది?, రాక్రీట్ సంస్థకు ఎందుకు బిల్లులు ఆపారని జడ్జిగారు ప్రశ్నిస్తే.... మాకు, ఆ సంస్థకు సంబంధం లేదని అడ్వకేట్ జనరల్ చెప్పారు. తాము ఆ సంస్థపై కోర్టుకు వెళ్లలేదని, ఆ సంస్థపై విజిలెన్స్ విచారణ వేయలేదని చెప్పారు. తాము డబ్బులిస్తున్న లబ్ధిదారులపై విజిలెన్స్ విచారణ వేశామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతో లబ్ధిదారుడు ఇల్లు కట్టుకుంటున్నాడని, ఇందుకోసం ఓ కాంట్రాక్టర్‌ను ఎన్నుకున్నారు ఇందులో మీ ప్రమేయం ఏముందని కోర్టు ప్రశ్నిస్తే ఇక ఈ కేసు నుంచి ఏమీ సాధించలేమని భావించి ఆరోజు నుంచి కౌంటరు వేయకుండా నిలిపేశారు. 12న శ్రీసత్యసాయి జిల్లా కేంద్రం పుట్టపర్తిలో నిర్వహించే ఫీజుపోరు, యువత పోరుకు నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున తరలిరావాలని మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పిలుపునిచ్చారు.

## కైలాసగిరిపై కలకలం



**విశాఖపట్నం-నవభూమి :**కైలాసగిరిపై శుక్రవారం ఉదయం దట్టమైన నల్లని పొగలు అలుముకున్నాయి. అగ్నిమాపక శకటం వెళ్లి మంటలను అదుపుచేసింది. ఆ తరువాత వీఎంఆర్‌డీఏ కమిషనర్ విశ్వనాథన్ వెళ్లి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. రోప్‌వే ఆగేచోట ఎండుటాకులు కుప్పగా ఉండడంతో అక్కడి సిబ్బంది వాటికి మంట పెట్టి విధుల్లోకి వెళ్లిపోయారు. ఆ మంటలు పక్కనున్న పాత టైర్లకు అంటుకోవడంతో దట్టమైన పొగలు పైకి ఎగిశాయి. రోప్‌వేలో చక్రాలకు ఉపయోగించే టైర్లు అరిగిపోయాక పక్కన పడేస్తుంటారు. చెత్తకుప్ప పక్కనే అవి ఉండడంతో అంటుకుని మంటలు పెద్దవయ్యాయి. ఈ విషయం గుర్తించి రోప్ వే కాంట్రాక్టర్‌ను కమిషనర్ మందలించారు. ఇచ్చిన స్థలాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, మళ్లీ మంటలు పెడితే ఉపేక్షించబోమని, దీనికి కారణమైన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆ తరువాత ఆయన కైలాసగిరి మొత్తం తిరిగి అవసరమైనచోట్ల ఫైర్ ఫైటింగ్ పరికరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ ప్రమాదంలో ఎటువంటి నష్టం జరగలేదని వెల్లడించారు. వీఎంఆర్‌డీఏ సెక్రటరీ మురళీకృష్ణ, ఇంజనీరింగ్ అధికారులు కూడా ఘటనా స్థలాన్ని సందర్శించారు. మరోసారి ఇలాంటి ఘటనలు జరగకుండా తగిన చర్యలు చేపట్టాలని వీఎంఆర్‌డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ అధికారులకు ఆదేశించారు.

## సెండ్ మేరీస్‌లో ఫుడ్ ఫెస్టివల్ మహిళా దినోత్సవం వేడుకలు






**దెందులూరు . మార్చి 8 నవభూమి :**వివిధ రకాల ఆహారం తయారీ ఉపయోగం నష్టాలు ను విద్యార్థులు ప్రాథమిక స్థాయి నుంచి నేర్చుకోవాలని దెందులూరు సిహెచ్సి సూపర్డెంట్ డాక్టర్ సుందర్ అన్నారు శనివారం దెందులూరు సెండ్ మేరీస్ యుపి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు పాఠశాల ప్రిన్సిపల్ రెవరెండ్ సిస్టర్ మరియా ఆధ్వర్యంలో వైభవంగా జరిగాయి. తొలుత పాఠశాల విద్యార్థులు తయారుచేసిన వివిధ రకాల ఆహారా పదార్థాలను ప్రదర్శించారు వైద్యుల బృందం అతిథులు వాటిని తొలగించి కొనుగోలు చేశారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు లో భాగంగా సిఎస్సి మహిళ వైద్యులను ప్రిన్సిపల్ తేన ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు.

## మహిళలను మహాశక్తిగా తీర్చిదిద్దేది చంద్రన్న

### మహిళా పారిశ్రామికవేత్తలకు మరిన్ని ప్రోత్సహకాలు అందిస్తాం

### అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి




**ఎమ్మిగనూరు, మార్చు08 (నవభూమి) :**మహిళలను మహాశక్తిగా తీర్చిదిద్దేది చంద్రబాబు తోనే సాధ్యం. అన్ని రంగాల్లో మహిళా సాధికారతను ప్రోత్సహిస్తు డ్వాక్రా స్వయం శక్తి మహిళా సంఘాల విజయాలతో ప్రపంచమే ఏపీ వైపు చూసేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేయూతనూ ఇస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర రెడ్డి గపేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలకు ఎమ్మెల్యే బీవీ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మహిళా సమానత్వం కోసం, సాధికారత కోసం, హక్కుల పరిరక్షణ కోసం ఆది నుంచి కృషి చేస్తోంది తెలుగుదేశం పార్టీ అన్నారు. చంద్రబాబు గారి స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్ లో సైతం మహిళా సాధికారత, క్షేమం, భద్రతకు ప్రాముఖ్యతనిస్తూ లక్ష్యాలను నిర్దేశించారన్నారు. మహిళలకు ఆర్థిక భరోసా కల్పించటం కోసం నాడు డ్వాక్రా తీసుకొచ్చారని, డ్వాక్రా మహిళలు అద్భుతాలు సృష్టిస్తారన్నారు. ఈ రోజు డ్వాక్రా మహిళలు అద్భుతాలు సృష్టిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు అంగనవాడి మహిళలు టిడిపి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్లో విద్యార్థినీలకు కనీస సౌకర్యాలు కల్పించండి

### ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

**అనంతపురం మార్చి 08 నవభూమి :**అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా కేఎస్ఎన్ కాలేజీ సందర్శించడం జరిగింది. ఈ కళాశాల హాస్టల్ విద్యార్థినులతో కళాశాలకు వసతి సౌకర్యాలు గూర్చి చర్చించి,నిలిచిపోయినటువంటి, హాస్టల్ గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపి విద్యార్థులతో ముచ్చటించి వారి ఆరోగ్య సమస్యలను గురించి, భోజన వసతి గురించి విద్యార్థులతో మాట్లాడారు. అదేవిధంగా , ప్రిన్సిపల్ , అధ్యాపకులతో చర్చించి, ఈ కళాశాలకు కావలసిన మౌలిక సదుపాయాల్ని తరగతి గదులు , హాస్టల్ గదులు, లైబ్రరీ భోజనశాలను పరిశీలించి అసంపూర్ణంగా ఉన్నటువంటి వాటిని పూర్తి చేయడానికి తన వంతు కృషి చేస్తానని , హాస్టల్ విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలకు పరిష్కారం మార్గాన్ని చూపుతానని, ఆర్జేడి నాగలింగారెడ్డి తో చరవాణిలో ఎంపీ మాట్లాడి త్వరితగతిన అసంపూర్ణంగా ఉన్నటువంటి హాస్టల్ గదులను పూర్తి చేయాలని, ఒకసారి కళాశాల సందర్శించి తగిన నివేదికలను ఉన్నత అధికారులు పంపాలని ,ఇంకా చాలామంది విద్యార్థులుకు హాస్టల్ వసతి కల్పించే అవకాశం ఉందని , వీటికి సంబంధించిన విషయాలన్నింటినీ పూర్తి చేయాలని ఉన్నతాధికారులకు నివేదిక పంపాలని తెలియజేశారు. విద్యార్థులకు అత్యవసర చికిత్స కోసం జిల్లా మెడికల్ అధికారి తో మాట్లాడడం జరిగింది, తరగతి గదులను కళాశాల ప్రాంగణాన్ని మొత్తం పరిశీలించి, పరిష్కరిస్తామని కళాశాల కోసం అవసరమైన వసతులను గూర్చి ప్రిన్సిపాల్ తో చర్చించి, పరిష్కరిస్తామని తెలియజేశారు, ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కేసి సత్యలత పార్లమెంట్ సభ్యులు ని సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు డాక్టర్ రామాంజనేయులు, డాక్టర్ రమణా నాయుడు, ఆదినారాయణ, డాక్టర్ వై అంజనా రెడ్డి, డిప్యూటీ వార్డెన్స్, రమాదేవి, లక్ష్మి, మణిమాల, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



నవభూమి
www.navabhoomi.in
9
హైదరాబాద్
ఆదివారం
09 । మార్చి 2025


# బచ్చన్ ప్లే పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**అనంతపురం, మార్చి 8 నవభూమి :**అనంతపురంలోని బచ్చన్ ప్లే స్కూల్ ఆధ్వర్యంలో మానో ఫంక్షన్ హాల్ (4వ టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలో) లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాన్ని విద్యార్థుల తల్లుల గౌరవార్థం ప్రత్యేకంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లుల కోసం వినోదాత్మక ఆటలను నిర్వహించగా, అందరూ ఉత్సాహంగా పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు. కొందరు తల్లులు తమ నృత్య, క్రాఫ్ట్ కళలను ప్రదర్శించి అందరి ప్రశంసలు పొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ మహిళల గొప్పతనాన్ని, కుటుంబాల్లో, సమాజంలో వారి కీలక పాత్రను వివరిస్తూ ఉత్తేజభరితమైన ప్రసంగం చేశారు. ఈ ప్రత్యేక సందర్భాన్ని గుర్తుచేసుకుంటూ, హాజరైన ప్రతి తల్లికి మెడల్స్ అందజేసి వారి సేవలను గౌరవించారు. ఈ కార్యక్రమంలో బచ్చన్ ప్లే స్కూల్ ఛైర్మన్ శాలి దాదా గాంధీ ,ప్రిన్సిపాల్ లక్ష్మీ సరిత పాల్గొని, మహిళల సాధన, సమాజంలో వారి పాత్ర గురించి మాట్లాడి, వారికి అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమం ముగింపులో తల్లులందరూ ఆనందంతో, గర్వంతో కూడిన అనుభూతిని వ్యక్తం చేశారు. బచ్చన్ ప్లే స్కూల్ తమ విద్యార్థులతో పాటు వారి తల్లులకు సానుకూల వాతావరణాన్ని అందిస్తూ, కుటుంబ అనుబంధాన్ని మరింత బలపరిచే కార్యక్రమాలను నిర్వహించేందుకు ముందుండాలని తెలియజేశారు.

## మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

### డిఎంహెచ్ఓ డాక్టరు ఈ దేవి




**అనంతపురం మార్చి 08 నవభూమి :**అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి డా ఈ బి దేవి కార్యాలయంలో పనిచేస్తున్న మహిళా సిబ్బంది తో సమావేశం నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా డి యం ఎచ్ ఓ మాట్లాడుతూ ప్రస్తుతము మహిళలు అన్ని రంగాలలో అభిరుద్ధి పథంలో నడుస్తున్నారని లాగే మహిళలు పనిచేసే ప్రాంతాలలో ఏర్పడే సమస్యలకు భయపడుకుండ పనిచేయాలని మహిళలు మరింత అభిరుద్ధి చెందాలంటే ప్రతి ఆడబిడ్డ ను పుట్ట నిద్దాం , చదవనిద్దాం ,ఎదగనిద్దాం అన్న నినాదంతో ముందుకు వెళ్లాలని కోరారు ,అంతేకాక ప్రభుత్వముఅందించే వైద్య సేవలను ప్రజలకు అందించే విషయం లో మహిళా సిబ్బంది అధిక సంఖ్యలో అంటున్నారని అభివందనాలు తెలిపారు ,ఇలాగే భవిషత్తులో అన్నిరంగాలలో మరింత అభిరుద్ధి పథం లో అందరు పయనించాలని కోరారు .ఈ కార్యక్రమంలో కార్యాలయం పాలన అధికారి గిరిజా మనోహర్ రావు ,మహిళా ఉద్యోగులు , డెమో త్యాగరాజ్ ,గంగాధర్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు .

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం





**మామిడికుదురు. మార్చి 8.నవభూమి** .మహిళలు అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెంది పురుషులకు దీటుగా ముందుకు సాగాలని మామిడికుదురు మండల అధ్యక్షురాలు కుసుమ వనజ కుమారి తెలిపారు. మహిళా దినోత్సవం సందర్భంగా మామిడికుదురు మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా. ఎంపీపీ పాల్గొని మాట్లాడుతూ సృష్టికి మూల కారణం స్త్రీ అని ఒక తల్లిగా ఒక భార్యగా ఒక సోదరిగా అనేక బాధ్యతలు నిర్వహిస్తూ మగవారికి చేదోడు వాదోడుగా ఉంటూ ఆదర్శమూర్తి మహిళేనని తెలిపారు అనంతరం మండల అభివృద్ధి అధికారి కే వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సమాజంలో మహిళలు ఉన్నత స్థానంలో ఉండాలని కుటుంబంలో ప్రధాన పాత్ర పోషిస్తూ అన్ని రంగాల్లోనూ మగవారికి దీటుగా పనిచేయాలని మంచి పేరు ప్రతిష్టలు సంపాదించాలని ఆయన కోరారు .అనంతరం ఐసిడిఎస్ సూపర్వైజర్ . బి అన్నపూర్ణ మాట్లాడుతూ మహిళలు సమాజానికి పట్టుకొమ్మలని అన్ని రంగాల్లోనూ మహిళలు అభివృద్ధి సాధిస్తున్నారని కుటుంబంలో ప్రధాన పాత్ర పోషిస్తూ మంచి ఓర్పుతూ ఉండాలని తెలిపారు మహిళలందరికీ మహిళల దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండలంలో పనిచేస్తున్న మహిళలందరికీ ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో మండలంలోని మహిళా సర్పంచులు. ఎంపీటీసీ సభ్యులు. ఐసిడిఎస్ సిబ్బంది. మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా మునులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

### ఎమ్మెల్యే శిరీష విజయభాస్కర్

**రంపచోడవరం నవభూమి న్యూస్ :-** గిరిజన మహిళ సమాఖ్య వెలుగు, ఐటీడీఏ రంపచోడవరం వారి ఆధ్వర్యంలో యూత్ ట్రైనింగ్ సెంటర్ వద్ద జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీష విజయభాస్కర్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీష విజయభాస్కర్ మాట్లాడుతూ మహిళలందరూ కూడా ప్రతి రంగంలో ముందంజలో రానిస్తున్నారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళాభ్యున్నతికి అన్ని విధాల సహాయపడుతోందని మాట్లాడడం జరిగింది. గిరిజన మహిళ సమైక్య ద్వారా స్త్రీ నిధి రుణాలు 157 సంఘాల గాను మొత్తం రూ. 3,29,95,000, బ్యాంకు లింకేజీ రుణాలు 300 సంఘాలకు మొత్తం రూ.16.27 కోట్లు, మహిళ శక్తి ఆటోలు 2 మొత్తం రూ.6,00,000, రివాల్వింగ్ ఫండ్ ఋణాలు గంగవరం మారేడుమిల్లి మరియు వై రామవరం మండలాలకు రూ. 30,00,000. జనరల్ రిసోర్స్ ఫండ్ రుణాలు రంపచోడవరం మండలానికి రూ. 5,00,000, విడివికె ఋణాలు మిల్లెట్ యూనిట్స్ 3, మొత్తం రూ. 5,20,000, లను లబ్ధిదారులకు అందించడం జరిగింది. బిసి కార్పొరేషన్ ద్వారా కుట్టుమిషన్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించి, బీసీ మరియు ఎస్టీ మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం చే బీసీ కార్పొరేషన్ ద్వారా కుట్టు మిషన్ డ్రైవింగ్ 90 రోజులు ఉచిత కుట్టుమిషన్ మరియు శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు ఇవ్వడం జరుగుతుందని తెలపడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మహిళలు వారి వారి రంగాల్లో ఉత్తమంగా సేవలు అందించినందుకు గాను వారికి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్ట సింహాచలం, సబ్ కలెక్టర్ కల్పశ్రీ, ప్రజా ప్రతినిధులు, ఎన్డీయే కూటమి పార్టీల నాయకులు, అధికారులు, వెలుగు సంఘాల మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# మహిళా సాధికారతే ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పం

- ◆ అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుస్తున్న మహిళా మణులకు వందనాలు...శుభాభివందనాలు.
- ◆ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్క మహిళకు ప్రత్యేక శుభాకాంక్షలు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి





**అనంత పురం మార్చి08 నవభూమి :**మహిళ సాధికారతే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంకల్పమని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి మున్సిపల్ పరిధిలోని బ్రాహ్మణపల్లి శ్రీనివాస కళ్యాణ మండపంలో డిఆర్ డి ఏ వెలుగు , ఐసిడిఎస్ మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ చేతన్,ఎస్పీ రత్నా తో కలిసి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, మహిళా సాధికారికతోనే దేశ అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రతి ఇంట మహిళ ఆనందంగా ఉంటే ఆ ఇంట్లో అందరూ ఆనందంగా ఉంటారని పేర్కొన్నారు. అమ్మ త్యాగం మరువలేనిదని ప్రతి మనిషి అమ్మ రుణం తీర్చుకోలేరన్నారు. మహిళలను గౌరవించినప్పుడే ఆ ఇల్లు,గ్రామం, రాష్ట్రం,దేశం బాగుంటుందని అన్నారు. స్వర్గీయ నందమూరి తారకరామారావు కు ప్రతి మహిళా రుణపడి ఉండాలని అన్నారు.అందుకు కారణం మహిళలకు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్ బిల్లు అమలు అవుతుందంటే ఎన్టీఆర్ ప్రత్యేక కృషే అన్నారు. అదే విధంగా మహిళలకు ఆస్తి హక్కు తీసుకొచ్చిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందన్నారు. ప్రతి ఒక్కరూ మహిళల్ని గౌరవించాలని, అన్ని రంగాల్లో రాణించేలా మహిళలను ప్రోత్సహించేలా వారికి తోడ్పాటునివ్వాలని కోరారు. అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలకు మా తోటి సోదరీ సోదరీమణులకు ఆడబిడ్డలకు ,అక్కాచెల్లెళ్లకు ప్రతి ఒక్కరికి ,ఈ మహిళా దినోత్సవం సందర్భంగా మాజీ మంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు .అనంతరం డి ఆర్ డి ఎ వెలుగు ఆధ్వర్యంలో 222 మహిళా సంఘాలకు 18.92 కోట్లు ,అలాగే 15 వేల881 మహిళలకు రూ.130.65 కోట్ల రూపాయల బ్యాంకు లింకేజీ శ్రీనిధి సి ఎస్ ఎస్ బ్యాంకు రుణాలను కలెక్టర్ జిల్లా ఎస్పీ మాజీ మంత్రి డాక్టర్ మీదుగా మహిళా సంఘాలకు అందజేశారు. సున్నా వడ్డీ లేని రుణం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 51 మందికి 74 లక్షల రూపాయలను మహిళలకు అందజేశారు. విశిష్ట సేవలు అందుకున్న మహిళలకు పురస్కారం అందజేశారు. అనంతరం ఆవరణంలో ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్ ను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ వెలుగు ప్రాజెక్టు డైరెక్టర్ నరసయ్య, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వరలక్ష్మి ప్రాజెక్ట్ డైరెక్టర్ పద్మావతి, డి ఎంహెచ్ఓ ఫైరోజ్ బేగం, డిపిఓ సమత పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్ పట్టణ సీఐ సునీత మున్సిపల్ కమిషనర్ ప్రహ్లాద,జిల్లా సమైక్య సంఘం అధ్యక్షురాలు రాజేశ్వరి, పట్టణ సంఘం అధ్యక్షురాలు పద్మావతి, శ్రీనిధి , ఏజీఎం సత్యనారాయణ రామ్మోహన్, ఈశ్వరయ్య ,వేణుగోపాల్ ఏపిఎం గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మ విశ్వాసంతో అడుగులు వేయండి


- ◆ మహిళలకు వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత పిలుపు
- ◆ వైసీపీ జిల్లా కార్యాలయంలో ఘనంగా మహిళా దినోత్సవం



**అనంతపురం, మార్చి 08 , నవభూమి :**మహిళలు అనుకుంటే సాధించలేనిది ఏదీ లేదని, ప్రతి ఒక్కరూ ఆత్మ విశ్వాసంతో అడుగులు వేయాలని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సూచించారు. వైసీపీ జిల్లా కార్యాలయంలో మహిళా విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి హాజరయ్యారు. ముందుగా దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం మహిళలతో కలిసి కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అనంత మాట్లాడుతూ మహిళ లేకపోతే ఈ సృష్టే లేదన్నారు. అలాంటి మహిళా లోకానికి ప్రతి ఒక్కరూ గౌరవ మర్యాదలు ఇవ్వాలన్నారు. సమాజంలో ఎవరూ చేయలేని బాధ్యతలను వాళ్లు చేస్తున్నారన్నారు. ఆడ, మగ అనే తేడా లేకుండా అందరూ సమానమే అనే భావన రావాలన్నారు. వైఎస్ జగన్ హయాంలో మహిళా సాధికారతకు పెద్దపీట వేశామని తెలిపారు. మహిళలకు ఆర్థికంగా చేయూత అందించడమే కాకుండా ఐదేళ్ల కాలంలో ఏకంగా రూ.1,89,519 కోట్లను నేరుగా మహిళల ఖాతాల్లో జమ చేశామన్నారు. 2019 అసెంబ్లీ ఎన్నికల నాటికి మహిళల పేరిట పొదుపు సంఘాలలో ఉండే రూ.25,571 కోట్ల రుణాన్ని నాలుగు దఫాలుగా నేరుగా మహిళల చేతికి అందజేసినట్లు చెప్పారు. 2014లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు రుణాలు మాఫీ చేయకుండా మహిళల్ని మోసగించడమే కాకుండా.. సున్నా వడ్డీ పథకం సైతం రద్దు చేశారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వచ్చాక సున్నా వడ్డీ పథకాన్ని మళ్లీ అమలు చేసి ఏకంగా రూ. 4,969.04 కోట్లను అందించారన్నారు. వైఎస్ జగన్ హయాంలో మహిళాభ్యున్నతికి కృషి చేశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సున్నా వడ్డీ పథకానికి తిలోదకాలు ఇచ్చిందన్నారు. తల్లికి వందనం పథకానికి ఎగనామం పెట్టారన్నారు. మహిళల రక్షణ, భద్రత కోసం తెచ్చిన 'దిశ'ను కూడా కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని మండిపడ్డారు. చంద్రబాబు ఎప్పుడు అధికారంలో ఉన్నా మహిళా సాధికారత, మహిళాభ్యున్నతి, మహిళల రక్షణ అనేవి మేడిపండు చందంగా ఉంటాయని విమర్శించారు. కార్యక్రమంలో వైసీపీ మహిళా విభాగం నేతలు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# మహిళల పాత్ర ఎనలేనిది

- ◆ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి
- ◆ వైసీపీ జిల్లా కార్యాలయంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు






**నెల్లూరు,మర్చి 8,(నవభూమి):**ప్రస్తుత సమాజంలో మహిళల పాత్ర ఎనలేనిదని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గం ఇంచార్జ్,ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కొనియాడారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలకు వైసీపీ జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డితో కలిసి వైఎస్ఆర్సిపి నెల్లూరు సిటీ ఇంచార్జ్,ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ ను ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయా రంగాల్లో రానిస్తున్న మహిళలను సత్కరించి వారికి నేతలు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూనేడు మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రానిస్తుండడం అభినందనీయమన్నారు. ఒకప్పుడు మహిళ ఏ రంగంలో రాణించాలన్న పురుషుడు పాత్ర కొంత అవసరం ఉండేదని,నేడు అలా కాకుండా మహిళలే ఆత్మస్థైర్యంతో ముందుకు సాగుతూ.. విజయాలను సొంతం చేసు కుంటూ.. తమకు తిరుగు లేదని చాటుకుంటున్నారని తెలిపారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళల ఆకాంక్షలకు అనుగుణంగా వారి నిర్ణయాలను గౌరవిస్తూ.. మహిళలను ప్రగతి పథంలో నిలిపే పార్టీ అని అన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి కూడా అందుకు అనుగుణంగా మహిళలకు సంబంధించి ఎలాంటి సమస్య ఉన్న తక్షణమే పరిష్కరించాలన్న దృక్పథం కలవారని తెలిపారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు అనేక పథకాలు తీసుకువచ్చారన్నారు. అందులో భాగంగా ఆసరా, చేయూత,కాపునేస్తం వంటి పథకాలతో మహిళలు ఆర్థికంగా పురోగతి సాధించేందుకు అవకాశం కల్పించారని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో కూడా మహిళలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకొని.. మహిళా పక్షపాతి ప్రభుత్వాన్ని సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



## వైసిపి ఆధ్వర్యంలో ఘనంగా మహిళాదినోత్సవం



**అమలాపురం.మార్చి 8.. నవభూమి :**భారత రాజ్యాంగంలో మహిళలకు ప్రాధాన్యత కల్పించినందునే అన్ని రంగాల లో మహిళలు రాణించ కలుగుతున్నారని పలువురు వైసిపి నాయకులు పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా అమలాపురం లోని మాజీ మంత్రి విశ్వరూప్ నివాసం వద్ద శనివారం మహిళలు కేక్ కటింగ్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో అంబెద్కర్ కోనసీమ జిల్లా వైసిపి మహిళా అధ్యక్షురాలు వంగా గిరిజాకుమారి శాసన మండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయేలు కుడుపూడి సూర్య నారాయణ రావు జడ్ పిటిసిలు గెద్దం సంపద రావు పందిరి శ్రీ హరి ఉప్పలగుప్తం ఎం పి పి దంగేటి అచ్చుత జానకి రెడ్డి నాగేంద్ర మణి ఎంపిటిసిలు చిక్కం త్రినాధ కొంకి ఏడు కొండలు సాదే శ్రీ నివాసరావు సర్పంచులు కడిమి చిన్నవరాజు జున్నూరి వెంకటేశ్వరరావు పినిపే జయరాజు మోటూరి సత్యం కుంచే వెంకట రమణారావు బద్రి బాబ్జి మట్ట పర్తి నాగేంద్ర ఓగూరు విజయకుమార్ తాళ్ల విజయ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవం రోజునే మగువపై కత్తి వేటు



**అమలాపురం మార్చి 8.( నవ భూమి ప్రతినిధి.)** :అంబెద్కర్ కోనసీమజిల్లాలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజునే మహిళ కత్తి పోటుకు గురైన సంఘటన విషాదం కలిగించింది. ఇచ్చుటకు సమీ పంలోని అనాతవరం గ్రామంలో పొరుగింటి మహిళను చేట్ల మాలతి ని అదే గ్రామానికి చెందిన పంతగంటి జయరామకృష్ణ కత్తితో నరికిన సంఘటన ఆ ప్రాంతంలో మహిళ లో భయా బ్రాంతులను కలిగించింది. వీరిద్దరి మధ్య ఎప్పటినుండో ఇంటి సరి హద్దు వివాదం నడుస్తుండగా శనివారం మరింతరాజుకుంది. ఆవేశం తో కత్తితో దాడిచేసి గాయపరిచాడు. గాయ పడిన మాలతిని అమలాపురం ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోద చేసి ధర్యా ప్తు చేపట్టారు. నిందుతుడు పోలీసులకు లొంగిపోయి నట్టు సమాచారం.

## పేద ముస్లిం మహిళలకు జీవనోపాధి కొరకు అమాన వారి చేయూత !







**కందుకూరు, మార్చి 8 (నవభూమి) :**అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలతో ఐ.ఎఫ్.సి ఫౌండేషన్,కందుకూరు లి వారి ఆధ్వర్యంలో మహిళలు ఆర్థికంగా ఎదగాలని కందుకూరు, కావలి, ఒంగోలు ప్రాంతాల్లో పేద ముస్లిం మహిళలకు లిఅమాన ఆంధ్ర ముస్లిమ్స్ అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికాలి వారి సహాయంతో 13 మంది మహిళల జీవనోపాధి కొరకు తోపుడు బండ్లు , కుట్టుమిషన్ లు, టైలరింగ్, చీరల,టిఫిన్ సెంటర్ ల కొరకు సామాగ్రి ఫౌండేషన్ సెక్రటరి షంషేర్ చేతుల మీదుగా అందించడం జరిగింది. కుల,మతాలకతీతంగా పేదవారికి విద్య, వైద్యం, ఆర్థికపరంగా ఎంతో మందికి ఎన్నో రకాలుగా ఉచిత సేవలు అందిస్తున్న లిఐ.ఎఫ్.సి ఫౌండేషన్‌లి ని ఇరు ప్రాంతాల వారు అభినందిస్తూ,మహిళలకు జీవనోపాధి కొరకు సహాయం అందించిన అమాన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ,ఫౌండేషన్ భవిష్యత్ లో మరిన్ని మంచి కార్యక్రమాలతో ముందుకు వెళ్లాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రెసిడెంట్ సాజిద్, సెక్రటరీ షంషేర్, ట్రజరర్ హాఫీజ్, ఇంచార్జ్ అయూబ్ ఖాన్ పఠాన్, అన్సర్, షమ్ షూద్దీన్ పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని రక్షించుకునే బాధ్యత మనదే: ఫారెస్ట్ రేంజర్ అధికారి రవివర్మ



**మాడుగుల మార్చి 8 నవ భూమి** :మాడుగుల : మండలం లోని సీత బంధ గ్రామం లో శనివారం అగ్నిమాపక సిబ్బంది అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ అధికారి రవి వర్మ మాట్లాడుతూ వేసవి లో అడవి అగ్నికి ఆహుతి కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనదే అని అన్నారు. పర్యావరణాన్ని పరి రక్షించుకునే బాధ్యత మన అందరిపై ఉందని చెప్పారు. ఈ కార్యక్రమం లో వీర నారాయణం సర్పంచ్ , ఎంపీటీసీ , ఫారెస్ట్ సెక్షన్ అధికారి శేఖర్ , ఫారెస్ట్ గార్డ్ హరి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నవభూమి
www.navabhoomi.in



# అపార్ట్‌మెంట్ వాసుల నుంచి పన్ను వసూలు చేయని అధికారులు



**పాలకోడేరు-నవభూమి :** గ్రామాల్లో అభివృద్ధి పనులకు ఇంటి పన్ను, కుళాయి పన్నులు కీలకం. ఏటా పంచాయతీ అధికారులు లక్ష్యాల మేరకు పన్నులు వసూలు చేస్తారు. భీమవరానికి అతి సమీపంలో ఉన్న పాలకోడేరు మండలంలోని గొల్లలకోడేరులో మాత్రం అధికారులు నీటి పన్ను వసూలులో ఉదారంగా వ్యవహరిస్తున్నారు. వంద అపార్ట్ మెంట్‌లలో కుళాయి కనెక్షన్లు ఉన్నా మూడేళ్లగా పన్ను వసూలు చేయడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. గ్రామంలో మొత్తం కుళాయి కనెక్షన్లు 903 ఉండగా సుమారు రూ.5,41,800 పన్ను రూపంలో ఆదాయం వస్తుంది. గొల్లలకోడేరుగ్రామ శివారులో సంజన ఎస్టేట్‌లోని సుమా రు 28 అపార్ట్‌మెంట్స్‌లో సుమారు 750 ప్లాట్స్ ఉన్నాయి. ఒక్కొక్క అపార్ట్‌మెంట్‌కు సుమారు 5 నుంచి 6 పంచాయతీ వారు మంచినీటి కుళాయి కనెక్షన్లు అధికారికంగా ఇచ్చారు. మొత్తం అపార్ట్‌మెంట్స్‌లో 104 కుళాయి కనెక్షన్లు ఉన్నాయి. వందకు పైగా కనెక్షన్ల నుంచి పంచాయతీకి ఏటా సుమారు రూ. 6 లక్షలు రావలసి ఉంది. గొల్లలకోడేరు పంచాయతీ అధికారులు 2022%-2023, 2023-24, 2024-%25 సంవత్సరాల కుళాయి పన్ను వసూలు చేయలేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. పేదల ఇళ్లలో ఒక్క ఏడాది కుళాయి పన్ను చెల్లించకపోతే కనెక్షన్ కట్ చేస్తామని హుకుం జారీ చేసే అధికారులు మూడేళ్లుగా బడాబాబుల కుళాయి పన్ను ఎందుకు వసూలు చేయడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. కొన్ని గ్రామా ల్లో కుళాయి కనెక్షన్లకు ఆదాయం లేక ఇబ్బందులు పడుతుంటే గొల్లలకోడేరులో బడాబాబులు నివసించే అపార్ట్‌మెంట్స్‌లో నీటి కుళాయి పన్ను 2023 నుంచి 2025 సంవత్సరం వరకు ఎందుకు వసూలు చేయడం లేదని అంటున్నారు. అధికారులు దృష్టి సారించి పన్నులు వసూలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## మత సామరస్యాన్ని కాపాడండి !

### సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్





**అమరావతి, మార్చి 8 (నవభూమి)** అన్నమయ్య జిల్లా రాయచోటి లో జరిగిన ఘటనపై ముస్లిం సమైక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ సలవుద్దీన్ ఆధ్వర్యంలో రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత, మైనార్టీ మంత్రి ఫరూక్, ఐజీ సిద్దర్త్ కౌశల్, ఏపీ ఇండస్ట్రీయల్ చేర్మెన్ మంతెన రామరాజు కు కలిసి వినతిపత్రాలను సమర్పించారు. మత సమరస్యలకు భగం కలిగించేలా కొన్ని దుష్టశక్తులు గొడవలు సృస్టించాలని చూస్తున్నారు.రాష్ట్రంలో ఇలాంటి గొడవలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. రాయచోటి లో ఇరు వర్గాల ను పిలిపించి సునీతంగా పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సమైక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ సలావుద్దీన్, కోశాధికారి హాజీ అబ్దుల్ కలాం, ఉపాధ్యక్షులు మౌలా బేగ్,మహిళా అధ్యక్షురాలు సయ్యద్ మెహతాజ్ భేగం ,, అన్నమయ్య జిల్లా ఇంచార్జ్జీ మన్సుర్ అలీ ఖాన్, రాయలసీమ ఇంచార్జ్జీ షేర్ అలీ పాల్గొన్నారు.

## డేవిడ్ మార్తమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు




**దెందులూరు . మార్చి 8 నవభూమి :** కార్యక్రమాలు ఏవైనా సేవ ప్రేమ ఆదరణ తోడ్పాటు లక్ష్యంగా పనిచేయాలని డేవిడ్ మార్తమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ చార్లెస్ అన్నారు.శనివారం ఏలూరులో ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ చార్లెస్ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. లెక్చరర్ డాక్టర్ జ్యోతి సూపర్డెంట్ ఇంజనీర్ పి.అరుణ డాక్టర్ రత్న చైర్మన్ డాక్టర్ చార్లెస్ మహిళలకు దుస్తులు స్వీట్లు కేకులు పంపిణీ చేశారు.

## రావినూతలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం !



**రావినూతల, మార్చి 8 (నవభూమి) :** అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా స్టేడియంలి నందు రావినూతల మహిళా వాకర్స్ గ్రూప్ వారి ఆధ్వర్యంలో లిఆశా వర్కర్స్‌లి సేవలకి గుర్తింపుగా కొరిశపాడు మండల తెలుగు దేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు అనుబ్రోలు కస్తూరి మరియు తెలుగుమహిళలు వారిని సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు..

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

### సర్పంచ్ పాల్ దినకర్

### కౌతాళంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**కౌతాళం, మార్చి08(నవభూమి):** మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని సర్పంచ్ యస్ . పాల్ దినకర్ అన్నారు.ఈ మేరకు శనివారం మహిళ దినోత్సవం సందర్భంగా కౌతాళం గ్రామ పంచాయతీ ఆధ్వరంలో మహిళ దినోత్సవ సభను ఐసీడీఎస్ మహిళలు మరియు పంచాయతీ కార్యదర్శి బి. శివప్ప ఆధ్వరంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ యస్ . పాల్ దినకర్ పాల్గొని మాట్లాడారు. వివిధ చట్టాల పై అవగాహన మరియు మహిళలపై భద్రత విషయమై ప్రభుత్వాలు ఎటువంటి రాజీపడకుండా భద్రత కల్పించాలన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే అభివృద్ధి సాధ్య పడుతుందన్నారు. అనంతరం మహిళల చేత కేక్ కటింగ్ చేయించి మహిళలకు అంతర్జాతీయ మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే పంచాయతీ కార్యదర్శి బి. శివప్ప సభ ను ఉద్దేశించి మాట్లాడుతూ మహిళ దినోత్సవం గురించి తెలియజేశారు. అంటే చట్టాలు రాకముందు మహిళలపై వివక్ష ఉండేది. బాల్య వివాహాలు జరపటం మహిళలకు అన్యాయం జరిగేది కొంత మంది మేధావులు కృషితో ప్రత్యేక చట్టాలను ఏర్పాటు చేయటం వలన సమాజం లో ఏంతో కొంత మారవచిందన్నారు. ఈ కార్యక్రమములో ఐసిడియస్ మహిళలు ఆంగవాడి కార్యకర్తలు ఆశ వర్కర్లు పంచాయతి సిబ్బంది మరియు శ్రీ శక్తీ భవన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అందరికీ అందుబాటులో "బిసిఎం మెన్స్ వేర్ షోరూం"

- బిసిఎం మెన్స్ వేర్ షోరూం ప్రారంభం సందర్భంగా 30 శాతం డిస్కౌంట్ అందిస్తున్నాం
- ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి
- బిసిఎం మెన్స్ వేర్ షోరూం అధినేత కె వివేకానంద రెడ్డి
- బిసిఎం మెన్స్ వేర్ ప్రారంభానికి విచ్చేసిన ముఖ్య అతిథులందరికీ ధన్యవాదాలు
- అట్టహాసంగా బిసిఎం మెన్స్ వేర్,టెక్స్ టైల్స్ షోరూం








**నెల్లూరు,మర్చి 8,(నవభూమి):** నెల్లూరు నగరంలోని హరినాధపురం మొదటి వీధి దగ్గర మెయిన్ రోడ్ లో మానస హెూటల్ మిద్ది పైన నూతన బిసీఎం మెన్స్ వేర్,టెక్స్‌టైల్స్ షోరూం ప్రారంభానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ నాయకులు నెల్లూరు పవన్ కుమార్ రెడ్డి పాల్గొని.. బిసీఎం మెన్స్ వేర్,టెక్స్‌టైల్స్ షోరూం అధినేత కె వివేకానంద రెడ్డి,బంధుమిత్రులతో కలిసి బిసీఎం మెన్స్ వేర్,టెక్స్‌టైల్స్ షోరూంని అట్టహాసంగా ప్రారంభించారు.షోరూం ప్రారంభం ముందుగా పాస్టర్ నోవా ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు నెల్లూరు పవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ హరి నాధపురం చుట్టుపక్క ప్రాంతాల ప్రజలందరికీ,మరి ముఖ్యంగా స్టూడెంట్స్ లకు అందుబాటులో ఉండే విధంగాబిసీఎం మెన్స్ వేర్,టెక్స్‌టైల్స్ షోరూం ఏర్పాటు చేసిన అధినేత కె వివేకానందా రెడ్డికి అభినందించారు.బిసీఎం మెన్స్ వేర్,టెక్స్‌టైల్స్ షోరూంని నగర ప్రజలందరూ సందర్శించి ఆదరించాలని కోరారు.అనంతరం కె వివేకానంద రెడ్డి మాట్లాడుతూ బిసీఎం మెన్స్ వేర్,టెక్స్‌టైల్స్ షోరూం ప్రారంభానికి విచ్చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు నెల్లూరు పవన్ కుమార్ రెడ్డికి, తేజ ఈవెంట్ జీవన్ కి,బంధుమిత్రులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.ఈ షోరూం ప్రారంభం సందర్భంగా మెన్స్ వేర్,టెక్స్‌టైల్స్ లలో 30 శాతం డిస్కౌంట్ అందిస్తున్నామన్నారు. సరసమైన ధరలకే అన్ని కంపెనీల షర్ట్స్,జీన్స్, కాటన్ ఫ్యాట్స్,మెన్స్ వేర్ అన్ని అందుబాటులో ఉన్నారు.ఈ అవకాశాన్ని నగర ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ ప్రతాప్,నరేష్, బంధుమిత్రులు,తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం జగన్ దిష్టిబొమ్మ దహనం చేసిన వారిపై

# చట్టపరమైన చర్యలు తీసుకోండి

- చిన్న బజార్ పోలీస్ స్టేషన్ సీఐకు వినతి పత్రం అందజేసిన ఊటుకూరు నాగార్జున





**నెల్లూరు,మర్చి 8,(నవభూమి):** మర్చి 5వ తేదీ జనసేన నేతలు నెల్లూరు నగరంలోని గాంధీబొమ్మ సెంటర్లో మాజీ సియం వైఎస్ జగన్మోహన్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చిన్నబజార్ పోలీస్ స్టేషన్ సిఐకు వైసీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఊటుకూరు నాగార్జున మీడియాతో మాట్లాడుతూ వైసిపి జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి,సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దిష్టిబొమ్మ దహనంపై పోలీసులకు ఫిర్యాదు చేశామని తెలిపారు.సోషల్ మీడియాలో చిన్న చిన్న పోస్టులు పెట్టిన కారణంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలను పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి వారిపై కేసులు బనాయించడం సరికాదన్నారు.మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తుంటే.. పోలీసులు చోద్యం చూస్తూ తూతూ మంత్రంగా వ్యవహరించడం బాధాకరమైన విషయం అన్నారు.ఈ ఘటనపై ఇప్పటికైనా పోలీసులు చర్యలు తీసుకుంటారని,విశ్వాసం వ్యక్తం చేసి ఫిర్యాదు చేశామని తెలిపారు.2019 ఎన్నికల్లో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ రెండు చోట్ల పోటీ చేసి ఒక్క చోట కూడా డిపాజిట్ కూడా దక్కించుకోకుండా దారుణంగా ఓడిపోయిన చరిత్ర పవన్ కళ్యాణ్ ది అని విమర్శించారు.2024 ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ జనసేన పార్టీని తెలుగుదేశం పార్టీ కాళ్ల దగ్గర తాకట్టుపెట్టి 21 సీట్లు తీసుకున్నారని ఎద్దేవా చేశారు.2019 ఎన్నికల్లో రాష్ట్రంలో 151 యొక్క స్థానాల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలిచి జగన్మోహన్ రెడ్డి చరిత్ర సృష్టించిన విషయాన్ని గుర్తు చేశారు.వైఎస్ జగన్మోహన్ రెడ్డి గురించి మాట్లాడేటప్పుడు.. వారి స్థాయి తెలుసుకొని మాట్లాడాలని హితువు పలికారు.ప్రతి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త జగన్మోహన్ రెడ్డిని గుండెల్లో పెట్టుకున్నారన్నారు.కూటమి నేతలు ఇలాంటి చర్యలు కొనసాగిస్తే.. వారు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.అధికారం ఎవరికి శాశ్వతం కాదన్న విషయాన్ని గుర్తుపెట్టుకోవాలన్నారు.రాబోయే రోజుల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడిగా యువత అంతా ఏకమై జిల్లాను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అడ్డగా మారుస్తానన్నారు.ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు ఆశ్రిత రెడ్డి,వైసిపి ఆర్యవైశ్య విభాగం నాయకులు చీరల కిషన్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి మహిళ ఉన్నత స్థానాలకు చేరాలి

### జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ




**అనంత పురం మార్చి 08 నవభూమి :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరం లోని జె.యన్.టి.యు కళాశాలలోని ఆడిటోరియం లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలనతో మొదలైన కార్యక్రమంలో చైర్ పర్సన్ మాట్లాడుతూ వినా స్త్రీయా జననం నాస్తి, వినా స్త్రీయా గమనం నాస్తి, వినా స్త్రీయా జీవం నాస్తి, వినా స్త్రీయా సృష్టి యేవ నాస్తి, స్త్రీ లేనిదే జననం లేదు, గమనం లేదు అసలు సృష్టే లేదు అన్నారు పెద్దలు. మహిళలు ప్రస్తుత పోటీ ప్రపంచంలో మగవారితో ధీటుగా ఆటో నడపడం నుండి అంతరిక్ష్యం వరకు వెళ్ళే వరకు అన్ని రంగాలలో ముందున్నారని, రాజకీయాలలో, ఉద్యోగాలలో సత్తా చాటుతున్నారని తెలియజేసారు. మహిళ తన జీవితంలో ఎన్నో దశలను దాటుకుంటూ, ఎన్నో పాత్రలను పోషిస్తూ కూతురులా, భార్యలా, అక్కలా, చెల్లిలా, తల్లిలా ఇలా ఎన్నో భాద్యతలను నెరవేరుస్తూ వస్తుంది. అలాంటి మహిళా వారు ఆరోగ్యం, రక్షణ పై కూడా ద్రుష్టి పెట్టాలని, మహిళల రక్షణకు, మహిళా సాధికారతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరింత చిత్తశుద్ధితో పనిచేయాలని, గ్రామ స్థాయి నుండి మహిళల ఆరోగ్యంపై, పాఠశాల స్థాయి నుండి ఆడ పిల్లల రక్షణపై జిల్లా యంత్రాగం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనంతపురము పార్లమెంట్ సభ్యులు, రాప్తాడు, శింగనమల శాసన సభ సభ్యులు, జిల్లా కలెక్టరు, ఆసిస్టెంట్ కలెక్టరు, వివిధ కార్పోరేషన్ చైర్ పర్సన్లు, డైరెక్టర్లు, జిల్లా స్థాయి అధికారులు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## టీచర్ పోస్టులన్నీ గిరిజనులకే చెందాలి




**పాడేరు-నవభూమి** మెగా డీఎస్సీతోపాటు ఆదివాసీ స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి ఏజెన్సీలోని ఉపాధ్యాయ పోస్టులన్నీ స్థానిక గిరిజనులకే చెందేలా చట్టం చేయాలని గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుడు పి.అప్పలనర్స డిమాండ్ చేశారు. స్థానిక ఐటీడీఏ కార్యాలయం ఎదుట ఆదివాసీ అఖిలపక్ష ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రెండు రోజుల నుంచి నిర్వహిస్తున్న 'ఆదివాసీ ఆత్మగౌరవ దీక్ష' శుక్రవారం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏజెన్సీలో శత శాతం ఉద్యోగాలు స్థానిక ఆదివాసీలకే కేటాయిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన ప్రకటన ఇంతవరకు అమలుచేయకపోవడంతో నిరుద్యోగులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని అన్నారు. కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలను గిరిజనులతో భర్తీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం గిరిజన సలహా మండలిలో తీర్మానం చేసి నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. 1/70 చట్టాన్ని సవరించాలన్న స్పీకర్ అయ్యన్న పాత్రుడు వ్యాఖ్యలపై తాము చేపట్టిన 48 గంటల ఏజెన్సీ బంద్‌పై స్పందించిన సీఎం చంద్రబాబు... సోషల్ మీడియా వేదికగా చేసిన ప్రకటన మేరకు ఆదివాసీ అఖిల పక్ష ప్రజా సంఘాలు నాడు బంద్‌ను విరమించుకున్నాయన్నారు.


# మానవ జాతి మనుగడకు ప్రాణం పోసింది మగువలే

- వ్యవసాయ మార్కెటింగ్ పశు సంవర్ధక శాఖ మంత్రి అచ్చెన్నాయుడు

**అమలాపురం పురం. మార్చి 8 .( నవభూమి ప్రతినిధి) :** మానవజాతి మనుగడకు ప్రాణం పోసింది మగువలే న ని మహిళా సాధికారత తోనే స్వర్ణాంధ్ర సాధ్య పడుతుందని రాష్ట్ర వ్యవ సాయ సహకార మార్కె టింగ్ పశుసంవర్ధక పాడి పరిశ్రమ మత్స్య శాఖల మంత్రి మరియు జిల్లా ఇన్చార్జ్ మంత్రి కె. అచ్చెన్ననాయుడు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరిం చుకొని జిల్లా స్థాయిలో స్థానిక సత్యనారాయణ గార్డెన్స్ లో శనివారము నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుక లను ఆయన ప్రారంభించారు. హక్కులు సమానత్వం ఇతివృత్తం తో మహిళల ఆర్థిక సా మాజిక పోరాటాలను జాగృతి పెంచే విధంగా నిర్వ హించిన వేడుకల లో ఆయన మాట్లాడుతూ మానవ జాతి మనుగడ కు ప్రాణం పోస్తున్న స్త్రీ లు సామాజిక ఆర్థిక రంగాలలో స్వావలంబనను సాధించా లన్నారు మహిళలు స్వతంత్రంగా ఆర్థిక పరిపుష్టి సాధించి నప్పుడే సమాజం అభి వృద్ధి చెందుతుందన్నారు.స్వర్గీయ ఎన్టీఆర్ హయాం నుండి మహిళలకు ప్రాధాన్యత కలిగిందని నేటి ముఖ్య మంత్రి ఆధ్వర్యంలో మహిళా సంక్షేమం నూతన పోకడలతో ఎంతో పురోగతిని సాధిం చిందన్నారు. మహిళలు అన్ని రంగాలలో ముందుకు సాగుతున్నారన్నారు. అంగన్వా డీలకు గ్రాడ్యుటిని పెంచడం జరిగిందన్నారు స్వేచ్ఛ సమానత్వం కోసం సాగిస్తున్న పోరాటాలను మార్చి 8 మహిళా దినో త్సవం ఉత్తేజపరుస్తుందన్నారు ఇంటి యజమానిగా అమ్మగా అలిగా అక్కగా చెల్లిగా ఆత్మీయత పంచే మాతృ మూర్తి మహిళ అన్నారు రాష్ట్ర ప్రభుత్వం సుపరిపాలన అందించే దిశగా వాట్సాప్ గవర్నమెంట్ ను ప్రవేశ పెట్టిందని దీని ద్వారా సుమారు 500 రకాల సేవలు ప్రజలకు ఈ నెల చివరి నాటికి అందుబాటులోకి రాను న్నాయన్నారు జీవనగమనం లో వివిధ సమస్యల ను సహనం ఓర్పుతో ఎదు ర్కొంటున్న మహిళలలో పురుషుల కంటే మానసిక దృఢత్వం అధికమన్నారు మహిళ పేరున విశాలమైన ఆహ్లాదకర మైన గృహాలను నిర్మించడానికి ప్రభుత్వం సంక ల్పించిం దన్నారు. ప్రభు త్వ విప్ ముమ్మిడివరం శాసన సభ్యులు సుబ్బరాజు మాట్లాడుతూ మహిళా సాధికారత అంశాలన్నింటిలో మహిళలు తమ సత్తా చాటుతున్నారన్నారు. బలహీనులమని భావన ను దరిచేరనీయ కుండా ఆత్మ విశ్వాసం ఆత్మస్థైర్యంతో ముందుకు సాగా లన్నారు. అమలాపురం స్థానిక శాసనస భ్యులు అయి తా బత్తుల ఆనందరావు మాట్లాడుతూ మహిళ లేకుంటే సృష్టి జననం గమనం లేదన్నారు. స్త్రీల హక్కుల గురించి ఆనాడే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పోరాటాలు సాగించారని తదుపరి స్వర్గీ య ఎన్టీఆర్ స్త్రీల అభ్యు న్నతికి పాటుపడ్డారని 1996 నుండి డ్వాక్రా సంఘాలు ఏర్పాటు ద్వారా చంద్రబాబు నాయుడు మహిళల సంక్షే మానికి పెద్దపీట వేశారన్నారు మహిళలే మానవాళి ప్రగతికి ఊతమిస్తున్నారని స్త్రీ




మేధాపరంగా మానసికంగా ఆధ్యాత్మికంగా పురుషులకు సమఉజ్జి అన్నారు ఎమ్మెల్సీ ఐ వీ రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మహిళా సాధికారత, సమాన హక్కుల సాధన కోసం సమిష్టిగా ఉద్యమించా లన్నారు . ఎమ్మెల్సీ బి ఇస్రా యిల్ మాట్లాడుతూ మహిళా దినోత్సవ%శీ% చారిత్రాత్మక మైనదని, ప్రతి పురుషుడు విజయం వెనుక మహిళలు కీలక పాత్ర పోషించార న డంలో అతిశయోక్తి లేద న్నారు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ మాట్లా డుతూ సమాజంలో ఆడపిల్లల పట్ల ఉన్న సముచిత భావాలు పూర్తిగా తొలగి పోవాలన్నారు . మహిళల పట్ల మన ఆలోచన ధోరణిలో మార్పు రావాల్సిన అవసరం ఎంతైనా ఉంద న్నారు. ఇండ స్ట్రియల్ పార్క్ వంటి విధానాల ద్వారా పారి శ్రామికవేత్తలుగా ఎదుగుతూ స్థానికంగా ఉన్న కొబ్బరి ఆక్వా ఉత్పత్తులు ముడి సరుకు విలువ ఆధారిత పరిశ్రమలు నెలకొల్పుకుని పదిమందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు . ప్రభుత్వ పరంగా ఉత్పత్తులకు ఆన్లైన్ మార్కె టింగ్ పరిశ్రమలు ఏర్పాటుకు రాయితీలతో కూడిన పెట్టుబడులు అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంద న్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాతి మాట్లాడుతూ కుటుంబ వ్యవస్థ నుంచే మహిళల హక్కుల పట్ల అవగాహన పెరగాల్సిందని మహిళల హక్కుల పట్ల ప్రశ్నించే తత్వం, పోరాడే తత్వాలను అలవర్చుకోవాలని సూచిం చారు. మహిళలు వారికి ఉన్న ప్రాథమిక హక్కుల పట్ల ముందుగా అవగాహన పెంచుకొని వాటి సాధనకు ముందుకు రావాలన్నారు. .విద్య, వైద్యం, వ్యాపారాలు, రాజకీయాలు, క్రీడలు, బ్యాంకింగ్, అంత రిక్షం, టెక్నాలజీ వంటి పలు రంగాల్లో మహిళలు రాణిస్తూ మహిళా సాధికారత సాధన దిశగా అడుగులు వేస్తు న్నారన్నారు . భారత రాజ్యాంగం ప్రకారం సమా నత్వ హక్కుచట్టం భారత దేశంలోని మహిళ లకు సాధికారత కల్పించ డం లో సహాయపడుతుందన్నారు. ప్రతి రంగంలో మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్స హించడానికి, వారి హక్కు ల గురించి మహి ళలకు అవగాహన కల్పిం చడానికి అంతర్జాతీయ మహి ళా దినోత్సవ%శీ% దోహదపడు తోందన్నారు. ఆర్డీవో కే మాధవి మాట్లాడుతూ మహిళలు తల్లిగా భార్యగా కుటుం బం ఉన్నత స్థితికి చేరుకోవడంలో ఎంతో తోడ్పాటు అందించారని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. డి ఆర్ డి ఏ ద్వారా 650 గ్రూపులకు బ్యాంకు లింకేజీ స్త్రీ నిధి కింద రూ 130 కోట్లు రుణాలు, ఏడు మండల మహిళా సమైక్యలకు సిఐఎఫ్ నిధి కింద రూ 1.05 కోట్లు, పీఎం అజయ్ పథకం ద్వారా 83 మంది లబ్ధి దారులకు రూ 1.40 కోట్లు, మెప్మా ద్వారా 81 గ్రూపులకు రూ 7.03 కోట్లు, విశ్వకర్మ యోజన ద్వారా 80 మంది లబ్ధి దారులకు రూ 80 లక్షలు ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం ద్వారా 10 మంది లబ్ధిదారులకు రూ 3.88 కోట్లు, కుట్టు శిక్షణ కార్య క్రమానికి గాను 3,2 43 మంది లబ్ధిదారులకు రూ. 8.11 కోట్లు, చేనేత ముద్ర రుణాలు 28 మంది లబ్ధిదారులకు రూ 14 లక్షలు, 60 మంది లబ్ధిదారులకు ముద్ర స్టాండప్ రుణాలు రూ 3 కోట్లు మేర ఆర్థిక సహాయాన్ని పంపిణీ చేశారు.విధి నిర్వహణలో విశిష్ట సేవలు అందించిన ఉద్యోగులు, ఏడాదికి లక్ష రూపాయలు ఆదాయం గడుస్తున్న పారిశ్రామిక వేత్తలను వివిధ రంగా లలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన మహిళా అధికారులకు ప్రశంసా పత్రం మెమొంటో తో సత్కరించారు. చివరిగా వివిధ శాఖలు తమ తమ అభివృద్ధి కార్యక్ర మాలకు అద్దం పట్టే విధంగా ఏర్పాటు చేసిన స్టాల్స్ ను మంత్రులు అధికారులు పరిశీలించారు. ఈ కార్య క్రమంలో జిల్లా ఎస్పీ బీ కృష్ణారావు, ఎమ్మెల్సీ కె సూర్యనారాయణ రావు, కొత్తపేట ఎమ్మెల్యే బి సత్యానందరావు,అమూడ చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, మెట్ల రమణ బాబు డిఆర్ఓ రాజకుమారి ఐసిడిఎస్ పిడి శాంతి కుమారి డిఆర్డిఏ పిడి శివశంకర్ ప్రసాద్ పరిశ్రమల కేంద్రం జిఎం పీకే పీ ప్రసాద్ వివిధ శాఖలకు చెందిన అధికారులు వికాస మేనేజర్ జి రమేష్ సిడిపిఓలు మహిళా ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఆగి ఉన్న లారీని ఢీకొన్న ప్రైవేటు ట్రావెల్ బస్సు

**ఏలూరు–నవభూమి** జీవనోపాధికి తమ స్వగ్రామాలను విడిచి మహా నగరానికి వెళ్లారు. వారంతా తమ స్థాయికి తగిన వృత్తులను చేసుకుంటూ జీవిస్తున్నారు. తమ స్వస్థలాల్లో వివిధ కార్యక్రమాలకు హాజరయ్యేందుకు ఎంతో సంతోషంగా బయల్దేరి వస్తున్నారు. అయితే మార్గమధ్యలోనే రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఆ కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. హైదరాబాద్ నుంచి కాకినాడకు రమణ ట్రావెల్స్ బస్సు బుధవారం రాత్రి 34 మంది ప్రయాణికులతో బయలుదేరింది. ఏలూరు సమీపంలోని చొదిమెళ్ల వద్ద జాతీయ రహ దారిపై విజయవాడ నుంచి రాజమండ్రి వైపు వెళ్తున్న లారీ టైర్లు పేలిపోవడంతో రోడ్డుపై నిలిపివేశారు. లారీని అక్కడే ఉంచి డ్రైవర్, క్లీనర్ పక్కనే ఉన్న డివైడర్ వద్దకు వెళ్లి నిద్రిం చారు. రమణ ట్రావెల్ బస్సుకు ముందు వెళ్తున్న మరో బస్సు డ్రైవర్ లారీని గమనించి ఒక సారిగా కుడివైపునకు వెళ్లి ఆ లారీని తప్పించి ముందుకెళ్లిపోయాడు. అయితే ఆ బస్సు వెనుకే వస్తున్న రమణ ట్రావెల్ బస్సు డ్రైవర్ లారీని తప్పించలేక వేగంగా ఢీ కొనడంతో బస్సు బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో ప్రైవేటు బస్సు డ్రైవర్‌తో పాటు ముగ్గురు ప్రయాణికులు మృతి చెందగా మరో 21 మంది తీవ్రంగా గాయ పడ్డా రు. క్షతగాత్రులను ఏలూరు ప్రభుత్వాస్పత్రికి హైవే పెట్రోలింగ్ టీమ్ తరలించారు. క్షతగాత్రులు వీరే...ప్రమాదంలో 21 మంది తీవ్ర గాయాలయ్యారు. వీరిలో ముగ్గురు పిల్లలు, తొమ్మిది మంది మహిళలు ఉన్నారు. కోలా సురేఖ, కోలా రాజబాబు, కోలా లిఖిత, పనమనీడి ఆదిలక్ష్మి, మద్దాల కీర్తి, మాచర్ల సుజాత, మండపాక బాలాజీ, మండపాక శ్రీదేవి, మండపాక హరిణి, మండపాక శశిరేఖ, ఆర్నాలకంటి శ్రీలక్ష్మి, కోట వేణి, జి.మణికంఠ (క్లీనర్)పువ్వుల శ్యామ్‌కుమార్, శీలం ప్రకాష్, ఎం.ప్రతాప్, పి.అక్కమ్మ, పి.హేమలత, గొంజి విజయ్‌కుమార్, రామిశెట్టి సోమసత్యనారాయణ, టి.రవికుమార్ గాయాలపాలయ్యారు.



### ఘనంగా.. మహిళా

## దినోత్సవం వేడుక!

**◆ ప్రజలకు సేవలు అందించిన మహిళలకు సత్కారం ◆ ఏలూరి ఉచిత మెగా కంటి శిబిరానికి విశేష స్పందన ◆ వైద్య శిబిరానికి 364 మంది హాజరు ◆ శస్త్ర చికిత్సకు 159 మందికి రిఫర్ ◆ మహిళా అభ్యున్నతికి ఎమ్మెల్యే ఏలూరి విశేష కృషి ◆ కంటి వైద్య శిబిరంలో పలువురు వక్తలు**

**ఇంకొల్లు, మార్చి 8 (నవభూమి)** ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదేశాల మేరకు ఇంకొల్లు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏలూరి చారిటబుల్ ట్రస్ట్, నోవా అగ్రి గ్రూప్స్, గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్ సంయుక్తంగా శంకర్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో శనివారం ఇంకొల్లు జిల్లా పరిషత్ హై స్కూల్లో నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి ఏలూరి నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు గ్రామపంచాయతీ కార్మికులకు, మహిళా పోలీసులు, అంగన్వాడి సూపర్వైజర్లకు పూలమాల శాలువాలతో ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహారం స్టాల్ ను ఏర్పాటు చేశారు. విద్యార్థులకు అందిస్తున్న వివిధ రకాల వంటలు, స్నాక్స్ .. ఏర్పాటు చేశారు. వాటి వల్ల ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాల్ అందరినీ ఆకట్టుకుంది. కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన..మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే ఏలూరి సారథ్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఉదయం 8 గంటలను మధ్యాహ్నం 2 గంటల వరకు వైద్య శిబిరం కొనసాగింది. వైద్య శిబిరానికి మొత్తం 364 మంది హాజరు కాగా 159 మందిని కంటి శస్త్ర చికిత్సకు వైద్యులు రైఫర్ చేశారు. ఈరోజు 54 మంది శస్త్ర చికిత్సకు వెళ్లారు. క్యాంపుకు హాజరైన మహిళలకు పురుషులకు వేరువేరుగా ప్రత్యేక ఓపికౌంటర్లు ఏర్పాటు చేశారు. పురుషులకు మహిళలకు వేర్వేరుగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. క్యాంపులో ప్రత్యేక వైద్య బృందం రక్త, బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించారు. ప్రముఖ వైద్యురాలు అనూష కంటి పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మహిళా అభ్యున్నతికి ఎమ్మెల్యే ఏలూరి విశేష కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. మహిళలకు కుట్టు మిషన్లు,మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తూ కొండంత అండగా నిలుస్తున్నారన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రజలందరికీ నిరంతరం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని బాధ్యతగా తీసుకొని క్రమం తప్పకుండా ప్రతి నెల కంటి వైద్య శిబిరాలు, మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నారని పేర్కొన్నారు. మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళల కోసం ప్రత్యేకంగా కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సమాజం పట్ల బాధ్యతగా సేవా కార్యక్రమాలు కొనసాగించడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరికి కంటి వైద్య శిబిరం ద్వారా సేవలందిస్తూ కంటి వెలుగు ప్రదాతగా ఎమ్మెల్యే ఏలూరి నిలిచాడన్నారు. లక్ష మందికి కంటి శస్త్ర చికిత్సలు అందించేలా క్యాంపులు నిర్వహిస్తున్నారన్నారు. అనంతరం అన్నదాన





కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నాయుడు హనుమంతరావు, పొద వీరయ్య, పాలేరు రామకృష్ణ, వీరగంధం ఆంజనేయులు, డాక్టర్ శ్యామ్, కొల్లూరి శివాజీ, రఫీ, మార్క్, గ్యాస్ శీను, బేతపూడి సురేష్,రమేష్, బెల్లం సాంబయ్య, భాస్కర్, కిషోర్, ఆడుసుమల్లి కృష్ణ, దేవతోటి నాగరాజు, హనుమయ్య, శ్రీనివాసరావు, గుంజు వెంకట్రావు, చిలుకూరి శ్రీనివాసరావు, సీతారామయ్య, శ్రీనివాసరావు, మహిళా నాయకురాలు సంధ్య, రాజ్యలక్ష్మి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంకొల్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ వై వి రమణయ్య ఎస్పై సురేష్ లు పలువురు మహిళలను శాలువాలతో సత్కరించారు.




# వైభవోపేతం.. అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**◆ మహిళలు ప్రభుత్వం నుంచి వస్తున్న లాభాలను సద్వినియోగం చేసుకోవాలి ◆ మహిళలు రోల్ మోడల్స్ కావాలి ◆ జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**








**అనంతపురం బ్యూరో మార్చి 08 : నవభూమి :**అనంతపురం నగరంలోని జేఎన్టీయూలో ఉన్న నందమూరి తారక రామారావు ఆడిటోరియంలో శనివారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మినారాయణ, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, కడప ఏపీఎస్ఆర్టీసీ జోనల్ చైర్ పర్సన్ పూల నాగరాజు, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కమలమ్మ, ప్రశాంతి జిల్లా సమాఖ్య ప్రెసిడెంట్ సుశీలమ్మ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకోవడంతో పాటు వివిధ శాఖల పరిధిలో ఇస్తున్న లాభాలను అందరికీ తెలియజేయడం, అవగాహన కల్పించడం, సజావుగా అమలు చేయాలని చెప్పడం జరిగిందని, ఇందుకు సంతోషంగా ఉందన్నారు. మహిళలు ప్రభుత్వం నుంచి వస్తున్న లాభాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళలు ఆర్థికంగా స్వతంత్రంగా మారాలని, వారికి బ్యాంక్ అకౌంట్ ఉండాలని, వారు డబ్బు సంపాదించి వాడుకోవాలన్నారు. ప్రజా ప్రతినిధులు మహిళలకు ఒక రోల్ మోడల్ అని, మహిళలందరూ రోల్ మోడల్స్ ని చూసి వారు కూడా అలా కావాలని, అందుకు సాధనతో పాటు కష్టపడాలని, మహిళలకు జిల్లా యంత్రాంగం తోడుగా ఉంటుందన్నారు. ఐఏఎస్ అధికారి బి.వినూత్న కూడా ఒక మహిళ అని, జిల్లాలో బాగా పనిచేశారని, కేంద్ర ప్రభుత్వంలో వాటర్ రిసోర్స్ డిపార్ట్మెంట్లో అసిస్టెంట్ సెక్రటరీగా న్యూఢిల్లీలో పనిచేసేందుకు వెళుతున్నారని, ఆమె కూడా మహిళలకు స్ఫూర్తి అన్నారు. జిల్లాలో మంచి వాతావరణం ఉందని, జిల్లాలో బాల్య వివాహాలు, మహిళల ఆరోగ్యం ఒక సమస్యగా ఉందని, మహిళలపై ఏదైనా నేరం జరిగితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గ్రామస్థాయిలో అన్ని పథకాలను అమలు చేయడంలో అధికారులు కృషి చేస్తున్నారన్నారు. ఎటువంటి దురాచారాలు చేసినా చట్ట ప్రకారం సహించేది లేదని, సహించకూడదని ప్రధానమంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారన్నారు. జిల్లాలో అనేక మంచి కార్యక్రమాల అమలు చేయడం జరుగుతోందని, వాటిపై అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ స్త్రీ లేనిదే జననం, గమనం, సృష్టి లేదని, స్త్రీ అంటే శక్తి అని అన్నారు. మహిళలు అన్నింటా తానే బాధ్యతలు నిర్వర్తిస్తుంటారని, అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తున్నారన్నారు. ఆడ, మగ ఇద్దరూ సమానమేనని, మహిళా సాధికారత, ఆర్థిక అభివృద్ధి సాధించాలన్నారు. తాను మీ ముందు ఉన్నానంటే తన భర్త ప్రోత్సాహంతోనేనని అన్నారు. ఎంతోమంది మహిళలు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారని, మహిళలు ఆరోగ్యంను ఖచ్చితంగా వారే కాపాడుకోవాలని, ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలన్నారు. తల్లిదండ్రులు పిల్లలను క్రమశిక్షణలో పెట్టాలన్నారు. జిల్లా కలెక్టర్ అనంత అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. మహిళల ఆరోగ్య రక్షణకు క్యాంపులను ఏర్పాటు చేయాలని, మహిళల ఆత్మ రక్షణ కార్యక్రమాలు విస్తృతంగా ఏర్పాటు చేయాలన్నారు. ఈ సందర్భంగా అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మినారాయణ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి పురోభివృద్ధి గురించి చర్చించేందుకు ఇది మంచి వేదిక అన్నారు. స్త్రీని దేవతగా భావించే దేశంలో మహిళ విభిన్నమైన పరిస్థితుల్లో కుటుంబంలో మన్ననలు పొందుతోందని, మహిళలకు పెద్దపీట వేసే కార్యక్రమాలను ప్రభుత్వం తీసుకురాబోతుందన్నారు. దేశానికి రాష్ట్రపతి, ఆర్థిక మంత్రి మహిళలు అని, వారు అన్ని రంగాల్లో దేశాన్ని ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. మహిళల పట్ల అన్నగా ఆస్తిలో సమాన హక్కును దివంగత నేత ఎన్టీఆర్ ఇచ్చారని, మహిళలు రాజకీయంగా ఎదగాలని మహిళా రిజర్వేషన్ లో వారికి సగభాగం కల్పించారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డ్వాక్రా గ్రూపులను ఏర్పాటు చేసి లక్షల్లో, కోట్లల్లో పొదుపు చేసి ఆర్థికంగా మహిళలు వారి కాళ్లపై వారు నిలబడి ఆర్థిక పరిపుష్టిని సాధించేలా చేశారన్నారు. దీపం పథకాన్ని ఏర్పాటు చేసి గ్యాస్ సిలిండర్లు అందించారని, దీపం2 పథకం కింద ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నారన్నారు. మహిళా సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తున్నారని, లక్ష మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారు చేస్తున్నారని, జిల్లాలో 4,125





మందికి కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్నారన్నారు. సూపర్ సిక్స్ పథకాల అమలులో భాగంగా తల్లికి వందనం కింద 15000 రూపాయలు ఇచ్చే కార్యక్రమానికి త్వరలో శ్రీకారం చుట్టనున్నారని, ఉచిత బస్సు ప్రయాణం త్వరలో అమలు చేయబోతున్నారన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఏర్పాటు చేయడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. సావిత్రి బాయి పూలే, ఝాన్సీ లక్ష్మీబాయి, రుద్రమదేవి లాంటి ధీర వనితలను స్ఫూర్తిగా తీసుకొని మహిళలు ముందుకు నడవాలన్నారు. సమాజంలో మహిళలు గౌరవింపబడాలని, వారు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. తన భర్త ఉన్నప్పుడు తనకు రాజకీయాలు తెలియవని, ప్రజలు అడిగారని, రాష్ట్ర ముఖ్యమంత్రి చెల్లెలితో సమానంగా చూస్తూ రాజకీయాల్లో అడుగు వేయించారని, ఎమ్మెల్యేగా పోటీ చేయించారని, ప్రజలకు అండగా ఉండాలనే ఆలోచనతో మీ ముందుకు వచ్చానన్నారు. మహిళలు అనుకుంటే ఏదైనా సాధించగలరని, తాను మహిళలకు అన్నింటిలో సహకారం అందిస్తామన్నారు. ఆనాడు మహానేత ఎన్టీఆర్ మహిళలకు తొమ్మిది శాతం రిజర్వేషన్లు కల్పించారని, ఆస్తిలో వాటా ఇప్పించారని, డ్వాక్రా సంఘాలు పెట్టిన నాయకుడు సీఎం చంద్రబాబు అన్నారు. సంఘాల ద్వారా చాలామంది సభ్యులు లక్షాధికారులు అయ్యారని, ప్రతి కుటుంబంలోనూ రుణాలు తీసుకుని సక్రమంగా కట్టి తిరిగి రుణాలు పొందుతున్నారన్నారు. ప్రతి మహిళా వారి కాళ్లమీద నిలబడి కుటుంబాలను పోషించుకుంటున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1.20 లక్షల మందికి, నియోజకవర్గానికి 500 మందికి కుట్టుమిషన్లను రాష్ట్ర ముఖ్యమంత్రి అందిస్తున్నారన్నారు. మహిళలకు రిజర్వేషన్లను కల్పించారన్నారు. జిల్లాలో పలు రకాల సర్క్యూట్స్ ఏర్పాటు చేయడం పట్ల జిల్లా కలెక్టర్ కి కృతజ్ఞతలు తెలిపారు. అనంత ఆత్మ రక్షణ కింద ఆత్మ రక్షణ నైపుణ్యాలపై మహిళలకు శిక్షణ ఇప్పించాలన్నారు. హాస్టల్ లలో ఉన్న పిల్లల నడవడికను తల్లిదండ్రులు గమనించాలన్నారు. క్యాన్సర్ వల్ల మహిళలు ఇబ్బందులు పడుతున్నారని, ఆర్థికంగా నష్టపోతున్నారని, దీనిపై అవగాహన సదస్సు, క్యాన్సర్ క్యాంపును ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ స్త్రీ గౌరవింపబడినప్పుడే అభివృద్ధి జరుగుతుందన్నారు. తాను ఇక్కడ నిలబడేందుకు స్ఫూర్తి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని, సమాజంలో ఆడబిడ్డలు ముందుకు వచ్చే మగవాళ్ళతో పాటు అన్ని రంగాల్లో పోటీకి వచ్చి అభివృద్ధిని, రక్షణ కల్పిస్తూ మహిళలాభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో పాటుపడుతున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర రాజకీయాల్లో మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ప్రోత్సహిస్తున్నారని, దేశంలో అన్ని రంగాల్లోనూ మహిళలు వచ్చి పోటీ పడుతున్నారన్నారు. మహిళలకు ఆత్మ రక్షణ నైపుణ్యాలను అందజేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. మహానేత ఎన్టీఆర్ మహిళలకు సమాన హక్కులు కల్పించారని, కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక మహిళలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా యువ నాయకుడు, మంత్రి నారా లోకేష్ చర్యలు తీసుకుంటున్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మహిళలను అభివృద్ధి చేసేందుకు అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. మహిళలు ఆరోగ్యాన్ని బాగా చూసుకోవాలని, తల్లులు యుక్త వయసు నుంచే పిల్లలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా కడప ఏపీఎస్ఆర్టీసీ జోనల్ చైర్ పర్సన్ పూల నాగరాజు మాట్లాడుతూ గతంలో పంచాయతీ వ్యవస్థ నుంచి మహిళలను ముందుకు నడిపించిన వ్యక్తి ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళలు బాగుంటేనే సమాజం బాగుంటుందని పొదుపు సంఘాలను ఏర్పాటు చేశారని, రాష్ట్రంలో సంఘాలు మొదలుపెట్టగా దేశవ్యాప్తంగా అవి నడుస్తున్నాయన్నారు. దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు వరకు మహిళల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారన్నారు. తల్లిని పూజించాలి, భార్యను ప్రేమించాలి, సోదరిని దీవించాలి, మహిళలను గౌరవించాలని పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఐసిడిఎస్ పిడి, డిఆర్డిఏ పిడి, మెప్మా పిడి, ఎల్డిఎం, బిసి కార్పొరేషన్ ఈడి, డిఐసి జీఎం, డిఎస్పీ ఆయా శాఖల పరిధిలో మహిళలకి అందిస్తున్న రుణాలు, అమలు చేస్తున్న కార్యక్రమాలు, అభివృద్ధి పనులను వివరించారు. సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో అనంత ఆత్మరక్షణ కార్యక్రమంలో భాగంగా కోచ్ లక్ష్మీ సామ్రాజ్యం ఆత్మరక్షణ నైపుణ్యాలపై ప్రదర్శన నిర్వహించారు. లక్ పతి దీదీ లబ్ధిదారురాలు మంజుల, ఎన్జీవో హ్యూమన్ రైట్స్ ముంతాజ్ బేగం, ప్రభుత్వ పథకాల ద్వారా పొందుతున్న లబ్ధిని తెలిపారు. అంతకుముందు ఐసిడిఎస్, సెర్ప్, మెప్మా, పోలీస్, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను జిల్లా కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్యేలు పరిశీలించారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. తదనంతరం డిఆర్డిఏ ఆధ్వర్యంలో ప్రశాంతి సమాఖ్యకు సంబంధించి 903 స్వయం సహాయక సంఘాలకు సంబంధించిన 9,175 మంది మెంబర్లకు 101.13 కోట్ల రూపాయల మెగా చెక్కును సుశీలమ్మ బృందానికి జిల్లా కలెక్టర్, జడ్పీ చైర్ పర్సన్, ఎంపీ, ఎమ్మెల్యేలు అందించారు. పీఎంఏజెఏవై 68 ఎస్సీ మహిళా సభ్యులకు రూ.1.07 కోట్ల మెగా చెక్ ను ఉషోదయ కు చెందిన రామాంజనమ్మ బృందానికి పంపిణీ చేశారు. స్త్రీ నిధి కింద 1,512 మంది లబ్ధిదారులకు 12.78 కోట్ల రూపాయల మెగా చెక్ ను వెన్నెల గ్రూప్ నకు అందజేశారు. పరిశ్రమల శాఖ పరిధిలో పిఎమ్ఈజీపి కింద ఎంఎస్ఎంఈ రుణాలకు, పీఎం విశ్వకర్మ, స్టాండప్ ఇండియా, ముద్ర రుణాలకు సంబంధించి రూ.3.60 కోట్ల మెగా చెక్ ను లబ్ధిదారులకు అందించారు. హ్యాండ్లూమ్స్ మరియు టెక్స్టైల్స్ శాఖ పరిధిలో 11 ఎస్హెచ్జి వీవర్స్ కు 13.75 లక్షల రూపాయల చెక్కును అందజేశారు. మెప్మా శాఖ పరిధిలో 232 గ్రూపులకు 17.76 కోట్ల రూపాయల చెక్ ను అనంత సత్యసాయి జిల్లా సమాఖ్య సభ్యులకు, 5 మంది లబ్ధిదారులకు ముద్రా రుణాల మంజూరు పత్రాలను, 5 మంది లబ్ధిదారులకు ఎల్హెచ్ యూనిట్ల మంజూరు పత్రాలను, ప్రేరణ శక్తి కింద నలుగురు మెంబర్లకు రెండు లక్షల రూపాయల మెగా చెక్కును పంపిణీ చేశారు. రోల్ మోడల్ మహిళలకు సంబంధించి డిఆర్డిఏ పరిధిలో రాధారాణి, సుభద్రమ్మ, అనిత దేవి, మంజుల, వనజమ్మలను, లక్ పతి దీదీ కింద మంజుల, మెప్మా పరిధిలో ప్రేరణ శక్తి కింద రత్నమ్మ, ఏపీసీఎన్ఎఫ్ పరిధిలో కిసాన్ మహిళ ఎస్తర్ రాణి, ఉమెన్ వారియర్స్ కింద షేక్ ముంతాజ్ బేగం, కళ్యాణి, మెప్మా పరిధిలో సునీత, షేక్ మాభుని, అరుణ, డిఆర్డిఏ, మెప్మా పరిధిలో ఓఎన్డిసి ప్రొడక్ట్స్ పంపిణీకి సంబంధించి ఐదు మంది చొప్పున 10 మంది సభ్యులను జిల్లా కలెక్టర్, జడ్పీ చైర్ పర్సన్, ఎంపీ, ఎమ్మెల్యేలు సన్మానించి వారితో గ్రూప్ ఫోటో దిగారు. అనంతరం జడ్పీ చైర్ పర్సన్, ఎంపీ, ఎమ్మెల్యేలు, కడప ఏపీఎస్ఆర్టీసీ జోనల్ చైర్ పర్సన్, తదితరులను జిల్లా కలెక్టర్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మాలోల, ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి రామకృష్ణారెడ్డి, ఐసిడిఎస్ పిడి బిఎన్.శ్రీదేవి, ఆర్డీఓ కేశవ నాయుడు, ఎస్డిసి ఆనంద్, సమగ్ర శిక్ష ఏపిసి శైలజ, ఎల్డిఎం నర్సింహారావు, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాపరెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శ్రీధర్, హౌసింగ్ పిడి శైలజ, బిసి కార్పొరేషన్ డిడి కుష్బూ కొఠారి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, బిసి కార్పొరేషన్ ఈడి సుబ్రమణ్యం, డిఎస్పీ మహబూబ్ భాష, పోస్టల్ శాఖ ఉమామహేష్, ఆయా శాఖల అధికారులు, పెద్ద ఎత్తున మహిళలు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

### ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

# చింతూరు డివిజన్‌లో గణంగా ప్రపంచ మహిళా దినోత్సవం

**◆ ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ గుజ్జా సీతమ్మ**

**చింతూరు నవభూమి న్యూస్ :–**ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మొదటిసారి చింతూరు డివిజన్ లో గణంగా ప్రపంచ మహిళా దినోత్సవం నిర్వహించడం జరిగింది.

ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ గుజ్జా సీతమ్మ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులకు క్రీడలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది. అలానే పీహెచ్ఈలలో దీర్ఘకాలికంగా సేవలందిస్తున్న ఉద్యోగులను విశేష సేవా పురస్కారంతో సన్మానించడం. సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ పుల్లయ్య, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ మాట్లాడుతూ మహిళలే సమాజానికి మాతృమూర్తులని, ఈ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళ మండల అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ సమాజ నిర్మాణంలో తల్లిపాత్ర మహిళల పాత్ర అపురూపమైనదని మహిళలు నిర్దేశించిన విధంగానే సమాజం ప్రవర్తిస్తుందని ఆ పెట్టి పిల్లల సంరక్షణలో



సమాజ నిర్మాణంలో మహిళలు బాధ్యత యువతమైన పాత్రను పోషించాలని, అలానే మహిళా ఆరోగ్య సంరక్షణ విషయంలో వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగుల పాత్ర చాలా గొప్పదని కొనియాడారు. గౌరవ అతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జె ఏ సి రాష్ట్ర చైర్మన్ రాజబాబు మాట్లాడుతూ ప్రతి తల్లి వైద్యశాలల్లోనే ప్రసవం జరిగేలా చూడాలని బాధ్యత వైద్య ఆరోగ్యశాఖ మహిళా ఉద్యోగులు ప్రత్యేకంగా ఏజెన్సీ ప్రాంతంలో చాలా గొప్పగా వహిస్తున్నారని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జె ఏ సి ఏ ఎస్ ఆర్ జిల్లా కన్వీనర్ రామారావు దొర మాట్లాడుతూ సమాజంలోని పురుషులు అందరూ కూడా ప్రతి మహిళను అక్కగాను చెల్లిగానో తల్లిగానో చూడగలిగిన రోజు మహిళలకు సంపూర్ణ భద్రత రక్షణ అందజేయడం సాధ్యమవుతుందని మనందరి బాధ్యతని స్పష్టం చేశారు. ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తుష్టి జోగారావు మాట్లాడుతూ.. మహిళా దినోత్సవం నిజంగా మహిళలది మాత్రమే కాదని, యావత్ సమాజం ఘనంగా నిర్వహించుకోగనదని, అందుకే ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఈ కార్యక్రమానికి గణంగా నిర్వహించుకోవడానికి పూనుకున్నామని స్పష్టం చేశారు. సలహాదారులు మడివి నెహ్రూ మాట్లాడుతూ.. మన సమాజం ఏ స్థితికి చేరుకొని మహిళలు ఎంత స్వేచ్ఛగా సాధికారతతో మొనగలుగుతున్నారంటే పూలే దంపతుల కృషితోపాటు, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పాత్ర చాలా గొప్పదని, ఈ కారణంగానే మనం ఈరోజు ఇంత స్వేచ్ఛగా ఉన్నామని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా శాఖపరమైన దీర్ఘకాలిక సమస్యలను




పరిష్కరించాల్సిందిగా ఉన్నతాధికారులకు వినతి పత్రాలు అందజేయాల్సిందిగా డిప్యూటీ డి ఎం హెచ్ ఓ ని కోరుతూ వినతిపత్రాలు అందజేయడం జరిగింది. అలానే గౌరవ అతిథిగా విచ్చేసిన చింతూరు ఎస్సై రమేష్ కి మహిళా ఉద్యోగులకు రక్షణ కల్పించాల్సిందిగా వినతి పత్రం ఏ ఎస్ పి గారికి అందజేయవలసిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమం ఉదయం 9 గంటలనుండి సాయంత్రం 6 గంటలవరకు అట్టహాసంగా జరుపుకోన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్లోని 4 మండలాల్లోని అన్ని పీహెచ్సీలకు సంబంధించిన ఐజి ఆరోగ్య శాఖకు సంబంధించిన మహిళా ఉద్యోగులందరూ ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది.